**సందర్భం (iii) :** మూడవ సందర్భం AB < DE అయిన ME = AB అయ్యేట్లు ΔDEF. లో M తీసుకొని సందర్భం (ii) లో చెప్పినట్లుకొనసాగించిన AB = DE అని చెప్పవచ్చు అప్పుడు ΔABC $\cong$ ΔDEF.

రెండు త్రిభుజాలలో రెండు జతల కోణాలు, ఒక జత భుజములు సమానము.ఇక్కడ ఆ భుజము సమానముగానున్న సదృశ కోణాల జతల మధ్య భుజము కాదు. అయిననూ భుజాలు సర్వసమానంగా ఉంటాయా? అవి రెండూ సర్వసమానంగా ఉంటాయని మీరుగమనించవచ్చు ఎందుకోమీరు కారణం చెప్పగలరా?

ఒక త్రిభుజంలోని కోణాలమొత్తం 180° రెండు జత కోణాలు సమానమైతే మూడవ జత కోణాలు కూడా సమానమవుతాయి (180° సమాన కోణాల మొత్తము)

రెండు త్రిభుజాలలో రెండు జతల కోణాలు మరియు ఒకజత సదృశ భుజాలు సమానమైన ఆ రెండు త్రిభుజాలు సర్వసమాన త్రిభుజాలు. దీనిని మనం కో. కో.భు సర్వసమాన నియమం అంటాము. ఇప్పుడు మరికొన్ని ఉదాహరణలను చూద్దాం.

కోణాలు 40°, 50° మరియు 90° వుండేటట్లు త్రిభుజాలను గీయండి. ఈ విధంగా ఎన్ని త్రిభుజాలను గీయగలవు? భుజాలు పొడవు వేరువేరుగా వుండేటట్లు అనేక త్రిభుజాలను గీయవచ్చు (చిత్రం 5.14).



చిత్రం 5.14

త్రిభుజాలు సర్వసమానం కావచ్చు లేదా కాక పోవచ్చు అనేదాన్ని గమనించండి.

కావున త్రిభుజా సర్వసమానత్వానికి ముడు కోణాలు సమానమైతే సరిపోదు. అందువల్ల త్రిభుజాల సర్వసమానత్వానికి మూడు సమాన భాగాలలో ఒకటి భుజం అయివుండాలి.

ఇంకా కొన్ని ఉదాహరణలను తీసుకొందాం

**ఉదాహరణం 3 :** AB రేఖాఖండం CD రేఖాఖండానికి సమాంతరంగా వుంటుంది AD మధ్యబిందువు O (చిత్రం 5.15).

(i) $\Delta AOB \cong \Delta DOC$ (ii) BC కి కూడా మధ్యబింధువు 'O' అయిన నిరూపించండి.

**సాధన :-**

(i) $\Delta AOB$ మరియు $\Delta DOC$ లలో

$\angle ABO = \angle DCO$ (AB || CD : BC తిర్యగ్రేఖ ఏకాంతర కోణాలు)

$\angle AOB = \angle DOC$ (శీర్షాభిముఖ కోణాలు)

$OA = OD$ (దత్తాంశము)

$\therefore \Delta AOB \cong \Delta DOC$

(కో.కో.భు నియమంప్రకారం)

(ii) OB = OC (సర్వసమాన త్రిభుజాల సదృశ భుజాలు సమానం)

కావున BC మధ్యబిందువు 'O'



చిత్రం 5.15

**అభ్యాసం 5.1**

(1) చతుర్భుజం ACBD లో AC = AD మరియు $\angle A$ కు AB కోణా సమద్విఖండన రేఖ అయిన $\Delta ABC \cong \Delta ABD$ BC మరియు BD ల గురించి మీరు ఏమి చెప్పగలరు? (చిత్రం 5.16).



చిత్రం 5.16

(2) ABCD చతుర్భుజంలో AD = BC మరియు $\angle DAB = \angle CBA$ అయిన(చిత్రం 5.17).

(1) $\Delta ABD \cong \Delta BAC$

(2) BD = AC

(3) $\angle ABD = \angle BAC$ అని నిరూపించండి



చిత్రం 5.17

(3) AD, BC సమానము మరియు రేఖా ఖండము AB కి లంబములు అయిన CD రేఖాఖండము AB ని సమద్విఖండన చేయునని చూపుము. (చిత్రం 5.18).




చిత్రం 5.18

(4) $l$,m అనే ఒక జత సమాంతర రేఖలు $p$ మరియు $q$ అనే వేరొక జత సమాంతర రేఖలే ఖండించబడినవి $\Delta ABC \cong \Delta CDA$ అని నిరూపించుము (చిత్రం 5.19).




చిత్రం 5.19

(5) $\angle A$ యొక్క కోణసమద్విఖండన రేఖ $l$ అయిన $l$ పై B ఏదో ఒక బిందువు BP మరియు PQ లు B నుండి $\angle A$ యొక్క భుజాలకు గీచిన లంబాలు. (చిత్రం 5.20).

(i) $\Delta APB \cong \Delta AQB$

(ii) $BP = BQ$ లేదా B $\angle A$ భుజాలనుండి సమానదూరంలో వున్నదని చూపండి.




చిత్రం 5.20

(6) చిత్రం 5.21 లో $AC = AE$, $AB = AD$ మరియు $\angle BAD = \angle EAC$ అయిన $BC = DE$ అని నిరూపించుము.




చిత్రం 5.21

(7) AB ఒక రేఖాఖండము మరియు P దాని మధ్యబిందువు $\angle BAD = \angle ABE$ మరియు $\angle EPA = \angle DPB$ అయ్యేటట్లు D మరియు E బిందువులు AB కి ఒకే వైపు వున్నవి (చిత్రం 5.22).

(i) $\Delta DAP \cong \Delta EBP$

(ii) AD = BE అని చూపండి.



చిత్రం 5.22

(8) లంబకోణ త్రిభుజము ABC లో లంబకోణము $\angle C$ వద్ద వున్నది, కర్ణము AB యొక్క మధ్యబిందువు M, C బిందువు M కు కలిపి DM = CM అయ్యేటట్లు D బిందువు వద్దకు పొడిగించినారు చిత్రంలో చూసినట్లు D బిందువును B బిందువుకు కలిపారు (చిత్రం 5.23).

(i) $\Delta AMC \cong \Delta BMD$

(ii) $\angle DBC$ ఒక లంబకోణము

(iii) $\Delta DBC \cong \Delta ACB$

(iv) $CM = \frac{1}{2}$ AB అని చూపండి



చిత్రం 5.23

## 5.4 త్రిభుజము యొక్క కొన్ని ధర్మములు

పైన ఇంతవరకూ మనం త్రిభుజాల సర్వసమానత్వం యొక్క రెండు నియమాల గురించి నేర్చుకున్నాము. ఈ ఫలితాలను రెండు భుజాలు సమానంగా గల త్రిభుజ ధర్మాల అధ్యయనానికి ఉపయోగిద్దాము

కింద ఇచ్చిన కృత్యాన్ని చేయండి రెండు సమాన భుజాల పొడవు 3.5cm మరొక భుజం పొడవు 5cm మరొక భుజం వుండేటట్లు ఒక త్రిభుజాన్ని గీయండి (చిత్రం 5.24).



చిత్రం 5.24

ఈ విధమైన నిర్మాణాలు మీరు కింది తరగతులలో చేశారు ఇలాంటి త్రిభుజాలను ఏమని పిలుస్తారో గుర్తుచేసుకోండి.

ఒక త్రిభుజం లో ఏవైనా రెండు భుజాలు సమాన మైన దానిని సమద్విబాహు త్రిభుజము అని అంటారు. చిత్రం 5.24 లో $\Delta ABC$ సమబాహు త్రిభుజము $AB = AC$ అవుతుంది.

$\angle B$ మరియు $\angle C$ లను కొలవండి ఏమి గమనించారు?

వివిధ భుజాల కొలతలున్న సమద్విబాహు త్రిభుజాలను తీసుకొని, ఈ కృత్యాన్ని పునరావృతం చేయండి.

అటువంటి ప్రతి త్రిభుజములో, సమానభుజాలకు ఎదురుగావున్న కోణాలు సమానంగా వుండడాన్ని మీరు గమనిస్తారు. ఇది చాలా ముఖ్యమైన ఫలితము మరియు ప్రతి సమద్విబాహు త్రిభుజానికి ఇది సత్యము. దీనిని కింది విధంగా నిరూపించవచ్చు.

**సిద్ధాంతం 5.2 : ఒక సమద్విబాహు త్రిభుజములో సమాన భుజాలకు ఎదురుగానున్న కోణాలుసమానము**



చిత్రం 5.25

దానిని అనేక పద్ధతులలో రుజువు చేయవచ్చు. ఇక్కడ ఆ నిరూపణలలో ఒకటి ఇవ్వబడినది.

**సాధన :** ABC సమద్విబాహు త్రిభుజంలో $AB = AC$ అయిన $\angle B = \angle C$ అని నిరూపించాలి.

$\angle A$ యొక్క కోణసమద్విఖండన రేఖ గీస్తాము ఇది భుజము BC ని D బిందువు వద్ద ఖండించును అనుకోండి. (చిత్రం 5.25).

$\Delta BAD$ మరియు $\Delta CAD$ లలో

| | |
|---|---|
| $AB = AC$ | (దత్తాంశం) |
| $\angle BAD = \angle CAD$ | (నిర్మాణంప్రకారం) |
| $AD = AD$ | (ఉమ్మడి భుజం) |
| కావున $\Delta BAD \cong \Delta CAD$ | (భు.కో.భు సర్వసమాన స్వీకృతం ) |
| అందువలన $\angle ABD = \angle ACD$ | (సర్వసమాన త్రిభుజ సదృశ భుజాలుసమానం) |
| అనగా $\angle B = \angle C$ | (సమానకోణాలు) |

దీని విలోమం కూడా సరినా? అంటే "ఏదైనా త్రిభుజములో రెండు కోణాలు సమానమైన వాటి ఎదురుగా వుండే భుజాలు కూడా సమానము" అని మీరు చెప్పగలరా?

ఈ కృత్యాన్ని చేయండి.

BC ఏదైనా కొలత వుండి $\angle B = \angle C = 50^\circ$ వుండేటట్లు త్రిభుజం ABC గీయండి. $\angle A$ కి కోణసమద్విఖండన రేఖనుగీసి అది BC ని D వద్ద ఖండిస్తుంది (చిత్రం 5.26). $\Delta ABC$ ని కాగితంపై కత్తరించి శీర్షం A ని శీర్షం B తో ఏకీభవించేటట్లు AD గీతమీద మడిచండి.



చిత్రం **5.26**

AC మరియు AB భుజాల గురించి ఏమిగమనించావు AC,AB తో ఏకీభవిస్తాయని గమనించివుంటారు కావున AC = AB

మరికొన్ని త్రిభుజాలను తీసికొని కృత్యాన్ని పునరావర్తనం చేయాలి. ప్రతిసారి సమానకోణాల అభిముఖ భుజాలు సమానవుతాయి అనేదాన్ని గమనించండి కావున ఈ కింది అంశం కనిపిస్తుంది.

**సిద్ధాంతం 5.3: ఒక త్రిభుజంలో సమాన కోణాలకు ఎదురుగా వుండే భుజాలు సమానము.**

ఇది సిద్ధాంతం 5.2 కు విలోమం

ఈ సిద్ధాంతం కో.భు.కో సర్వసమానత్వ నియమం ఉపయోగించి సాధించవచ్చు. ఈ ఫలితాన్ని అన్వయించడానికి మనం కొన్ని ఉదాహరణలను తీసుకొందాం.

**ఉదాహరణం 4:** $\Delta ABC$ లో $\angle A$ యొక్క కోణసమద్విఖండనరేఖ AD, BC భుజానికి లంబంగానున్నది అయిన AB = AC అని $\Delta ABC$ సమద్విబాహు త్రిభుజమని చూపండి (చిత్రం 5.27)

**సాధన :** $\Delta ABD$ మరియు $\Delta ACD$ లలో

$\angle BAD = \angle CAD$ (దత్తాంశం)

$AD = AD$ (ఉమ్మడి భుజం)

$\angle ADB = \angle ADC = 90^\circ$ (దత్తాంశం)

కావున $\Delta ABD \cong \Delta ACD$ (కో. భు.కో నియమం)

దానివల్ల $AB = AC$ (సర్వసమానత్రిభుజాల సదృశ భుజాలు)

లేదా $\Delta ABC$ సమద్విబాహుత్రిభుజము.



చిత్రం 5.27

**ఉదాహరణం 5 :** $\Delta ABC$ లో సమాన భుజాలు AB, AC ల మధ్య బిందువుల వరుసగా E మరియు F (చిత్రం 5.28). BF = CE అని చూపండి



చిత్రం 5.28

**సాధన :** $\Delta ABF$ మరియు $\Delta ACE$ లలో

AB = AC (దత్తాంశము)

$\angle A = \angle A$ (ఉమ్మడి కోణము)

AF = AE (సమానభుజాలలో సగాలు)

కావున $\Delta ABF \cong \Delta ACE$ (భు.కో.భు. నియమం)

$\therefore$ BF = CE (సర్వసమాన త్రిభుజాలలోని సదృశ భుజాలు సమానం)

**ఉదాహరణం 6 :** ఒక సమద్విబాహు త్రిభుజము ABC లో D మరియు E బిందువులు AB=AC. BC పై BE = CD అయ్యేటట్లు బిందువులు(చిత్రం 5.29). అయిన AD = AE అనిచూపండి.



చిత్రం **5.29**

**సాధన :** $\Delta ABD$ మరియు $\Delta ACE$ లలో

AB = AC (దత్తాంశం) ......... (1)

$\angle B = \angle C$

(సమాన భుజాలకు ఎదురుగావున్న సమానకోణాలు) ......... (2)

ఇంకా BE – DE = CD – DE

అనగా BD = CE ......... (3)

కావున $\Delta ABD \cong \Delta ACE$

((1), (2), (3) ల నుండి మరియు భు.కో.భు. నియమం)

దానినుండి AD = AE (సర్వసమానత్రిభుజాల సదృశ భుజాలు)

### అభ్యాసం 5.2

(1) $\Delta ABC$ సమద్విబాహుత్రిభుజంలో AB = AC;. $\angle B$ , $\angle C$ లకోణ సమద్విఖండనరేఖలు 'O' బిందువు వద్ద ఖండించుకొంటాయి. A మరియు O బిందువులను కలపండి

(i) OB = OC

(ii) $\angle A$ కు కోణసమద్విఖండనరేఖ AO



చిత్రం 5.30

(2) $\Delta ABC$ లో AD అనునది BC భుజానికిగల లంబ సమద్విఖండనరేఖ (చిత్రం 5.30). AB = AC అయ్యేటటు సమద్విబాహు త్రిభుజమని చూపండి.



చిత్రం 5.31

(3) $\Delta ABC$ ఒక సమద్విబాహు త్రిభుజము సమాన భుజాలు AC, AB లకు గీసిన లంబాలు వరుసగా BE మరియు CF (చిత్రం 5.31). లంబాలు సమానమని చూపండి.



చిత్రం 5.32

(4) $\Delta ABC$ లో AC, AB భుజాలకు గీసిన లంబాలు BE మరియు BF లు సమానమయిన(చిత్రం 5.32).

(i) $\Delta ABE \cong \Delta ACF$

(ii) AB = AC అంటే $\Delta ABC$ సమబాహు త్రిభుజం అని చూపండి.



చిత్రం 5.33

(5) $\Delta ABC$, DBC లు ఒకే భుజము BCపై నున్న రెండు సమద్విబాహుత్రిభుజాలు (పటం 5.33). అయిన $\angle ABD = \angle ACD$ అనిచూపండి.



చిత్రం 5.34

(6) $\Delta ABC$ ఒక సమబాహు త్రిభుజం AB = AC అయిన AD = AB అయ్యేట్లు BA ని D వరకు పొడిగించిన $\angle BCD$ ఒక లంబకోణం అని చూపండి (చిత్రం 5.34).

(7) ABC ఒక లంబకోణ త్రిభుజం $\angle A = 90^\circ$ మరియు $AB = AC$. $\angle B$ మరియు $\angle C$ లను కనుగొనండి.

(8) ఒక సమబాహుత్రిభుజం యొక్క ప్రతి కోణము $60^\circ$ వుంటుందని చూపండి.

## 5.5 త్రిభుజాల సర్వసమానత్వానికి మరికొన్ని నియమాలు

త్రిభుజాల సర్వసమానత్వానికి ఒక త్రిభుజం యొక్క మూడుకోణాలు మరొక త్రిభుజం యొక్క మూడు కోణాలు సమానమైతే సరిపోదు అనే దాన్ని పైన తెలుసుకున్నారు. త్రిభుజాలసర్వసమానత్వానికి ఒక త్రిభుజం యొక్క మూడు భుజాలు. మరొకత్రిభుజం యొక్క మూడు భుజాలకు సమానమైతే సరి అని అంటే మీకు ఆశ్చర్యం అవుతుంది, ఇప్పటికే కిందితరగతులలో దీనిని పరీక్షించారు ఇది సత్యం.

దీనిని పరీక్షించడానికి భుజాలకొలత 4cm, 3.5cm మరియు 4.5cm వున్న రెండు త్రిభుజాలను గీసి వాటిని కత్తరించి, ఒకదాని పైఒకటి వుంచండి ఏమి గమనించారు? రెండు త్రిభుజాలు సంపూర్ణంగా ఒకదానితో ఒకటి ఏకీభవించేటట్లు సమాన భుజాలు ఏకీభవించేటట్లు అమర్చాలి. ఆందువల్ల త్రిభుజాలు సర్వసమానం.




చిత్రం 5.35

మరికొన్ని త్రిభుజాలను తీసుకొని ఈ కృత్యాన్ని పునరావృతం చేయాలి. దీనితో త్రిభుజాల సర్వసమానత్వమునకు మరొక నియమం లభిస్తుంది.

**సిద్ధాంతం : 5.4 : భుజము. భుజము.భుజము (భు. భు. భు) సర్వసమానత్వ నియమము.**

ఈ సిద్ధాంతాన్ని ఒక సరైన నిర్మాణాలను ఉపయోగించి సాధించవచ్చు భు.కో.భు సర్వసమాన త్వ నియమంలో సమాన కోణాలను సదృశ సమాన భుజాల జతల మధ్య వుంటే మాత్రమే త్రిభుజాలు సర్వసమానత్వాన్ని కలిగివుంటాయి లేకపోతే డవు అనేదాన్ని మీరు ఇంతకుముందే తెలుసుకొన్నారు.

**ఈ కృత్యాన్ని చేయండి:**

కర్ణం పొడవు 5cm మరియు మిగిలిన రెండు భుజాలలో ఒకదాని పొడవు 4cm వుండేటట్లు రెండు లంబకోణ త్రిభుజాలను గీయండి (చిత్రం 5.36).




చిత్రం **5.36**

త్రిభుజాలను కత్తరించి సమాన భుజాలు ఏకీభవించేటట్లు ఒకదానిపై మరొకటి వుంచండి అవసర మైనచో త్రిభుజాలను త్రిప్పండి మీరు ఏమి గమనించారు?

రెండు త్రిభుజాలు పరస్పరం ఏకీభవిస్తాయి. అందువల్ల ఆ త్రిభుజాలు సర్వసమానం వేరొక జత లంబకోణత్రిభుజాలను తీసుకొని ఈ కృత్యాన్ని పునరావృతం చేయండి మీరు ఏమి గమనిస్తారు.

రెండు లంబకోణ త్రిభుజాలు సర్వసమానం కావాలంటే, ఒక జత భుజాలు మరియు కర్ణాలు సమానంగా వుండాలి అనే దాన్ని మీరు కనుక్కోగలరు దీనిని క్రింది తరగతులలో పరీక్షించారు. ఈ విషయంలో లంబకోణము సమాన భుజాలమధ్య కోణంకాదు అనేదాన్ని గమనించండి.

అందువల్ల ఈ కింది సర్వసమానత్వ నియమాన్ని చూడండి

**సిద్ధాంతం : 5.5 రెండు లంబకోణత్రిభుజాలలో ఒకత్రిభుజములోని కర్ణము, భుజములు వరుసగా రెండవ త్రిభుజములోని కర్ణము, భుజాలకు సమానమైన ఆరెండు త్రిభుజాలు సర్వసమాన త్రిభుజాలు.**

**గమనించండి:** లం.క.భు అనగా లంబ కోణము– కర్ణము– భుజము అని అర్థం

కొన్ని ఉదాహరణలను తీసుకుందాం.

**ఉదాహరణ 7:** AB ఒక రేఖా ఖండము. P మరియు Q అనే బింధువులు AB కి రెండు వైపులలో A, B లకు సమాన దూరంలో ఉన్నాయి. (చిత్రం 5.37) అయిన . PQ రేఖ AB లంబసమద్వి ఖండన రేఖ అని చూపండి.

**సాధన :** PA = PB మరియు QA = QB అని ఇవ్వ బడినది. మీరు PQ⊥AB కి లంబమని మరియు దానిని సమద్విఖండన చేస్తుందని చూపాలి PQ, AB ని C బిందువు వద్ద ఖండించును ఈ చిత్రంలో సర్వసమాన త్రిభుజాలగురించి ఆలోచించగలరా?



చిత్రం **5.37**

$\Delta PAQ$ మరియు $\Delta PBQ$ తీసుకోండి

$AP = BP$ (దత్తాంశం)

$AQ = BQ$

$PQ = PQ$ (ఉమ్మడి భుజం)

కావున $\Delta PAQ \cong \Delta PBQ$ (భు. భు.భు. సర్వసమానత్వ నియమము)

$\therefore \angle APQ = \angle BPQ$ (సర్వసమాన త్రిభుజాల త్రిభుజాల సదృశ కోణాలు)

$\Delta PAC$ మరియు $\Delta PBC$ లలో

$AP = BP$ (దత్తాంశం)

$\angle APC = \angle BPC$ ($\angle APQ = \angle BPQ$ పైన నిరూపించబడినది)

$PC = PC$ (ఉమ్మడి భుజం)

కావున $\Delta PAC \cong \Delta PBC$ (భు.కో.భు నియమం)

$AC = BC$ (సర్వసమాన త్రిభుజాల సదృశ భుజాలు) ..............(1)

మరియు $\angle ACP = \angle BCP$ (సర్వసమాన త్రిభుజాల సదృశ కోణాలు)

ఇంకా $\angle ACP + \angle BCP = 180°$ (సరళయుగ్మాలు)

కావున $2\angle ACP = 180°$

లేదా $\angle ACP = 90°$ ..............(2)

(1), (2) ల నుండి PQ, AB కి లంబ సమద్విఖండన రేఖ అని చెప్పవచ్చు గమనించవలసిన విషయమేమింటే $\Delta PAQ$, $\Delta PBQ$ ల సర్వసమానత్వం రుజువు చేయకుండా $\Delta PAC \cong \Delta PBC$ అని నిరూపించలేము.

$AP = BP$ (దత్తాంశం)

$PC = PC$ (ఉమ్మడి భుజము)

మరియు $\angle PAC = \angle PBC$ ($\Delta APB$ లో సమాన భుజాలకు ఎదురుగా నున్న సమాన కోణాలు)

దీనినుండి ఇది రెండూ సర్వసమానం కాదు ఎందుకంటే ఈ ఫలితం భు. భు. లో నియమాన్ని ఇస్తుంది కాని త్రిభుజాల సమానత్వానికి ఈ నియమం ఎల్లప్పుడూ నిజంకాదు ఇంకా కోణ జత సమాన భుజాల జతల మధ్య కోణము కాదు ఇప్పుడు కింది ఉదాహరణలను గమనించండి.

**ఉదాహరణ 8:** $l$,m రేఖలు A బిందువు వద్ద ఖండించుకొంటున్నాయి P బిందువు ఈ రేఖలకు సమాన దూరంలో ఉంది (చిత్రం 5.38). AP రేఖ $l$,m ల మధ్య ఏర్పడిన కోణాన్ని సమద్విఖండన చేస్తుందని చూపండి.

**సాధన :** $l$ ,$m$ రేఖలు A బిందువు వద్ద ఖండించుకొంటున్నాయి $PB \perp l$, మరియు $PC \perp m$.

$PB = PC$ (అని ఇవ్వబడినది)

$\angle PAB = \angle PAC$ అని చూపాలి.

$\Delta PAB$, $\Delta PAC$ లలో

$PB = PC$ (దత్తాంశం)

$\angle PBA = \angle PCA = 90°$ (దత్తాంశం)

$PA = PA$ (ఉమ్మడి భుజం)

కావున $\Delta PAB \cong \Delta PAC$ (లం. క. భు. నియమం)

కావున $\angle PAB = \angle PAC$ (సర్వసమాన త్రిభుజాల సదృశ కోణాలు)




చిత్రం **5.38**

ఈ ఫలితము అభ్యాసం 5.1 ప్రశ్న 5 యొక్క ఫలితం విలోమము అనేదాన్ని గమనించండి.

## అభ్యాసం 5.3

1. ఒకే భుజం BC పై $\Delta ABC$ మరియు $\Delta DBC$ సమద్విబాహుత్రిభుజాలు ఏర్పడినవి A మరియు D శీర్షాలు BC కి ఒకే వైపు వున్నవి (చిత్రం 5.39). AD ని పొడిగించిన BC ని P బిందువువద్ద ఖండిస్తుంటే.
   (i) $\Delta ABD \cong \Delta ACD$
   (ii) $\Delta ABP \cong \Delta ACP$
   (iii) $\angle A$ మరియు $\angle D$ ని AP సమద్విఖండనచేస్తుంది
   (iv) BC కి లంబం AP అని చూపండి.




చిత్రం **5.39**

2. ఒక సమద్విబాహుత్రిభుజముABC లో AB = AC,AD అనేది A నుండి BC కి గీసిన లంబము అయిన.

   (i) BC భుజాన్ని AD సమద్విఖండన చేయునని

   (ii) $\angle A$ ని AD కోణ సమద్విఖండన చేయునని చూపండి.

3. $\Delta ABC$లో రెండు భుజములు AB,BC మరియు మధ్యగతము AM వరుసగా $\Delta PQR$ లో రెండు భుజాలు PQ, QR లు మరియు మధ్యగతము PN కు సమానము (చిత్రం 5.40) అయిన.



చిత్రం **5.40**

   (i) $\Delta ABM \cong \Delta PQN$

   (ii) $\Delta ABC \cong \Delta PQR$ అని చూపండి.

4. $\Delta ABC$ లో BE, CF లు రెండు సమాన లంబములు, లం.క.భు సర్వసమానత్వ నియమాన్ని ఉపయోగించి $\Delta ABC$ సమద్విబాహుత్రిభుజమని చూపండి.

5. సమద్విబాహు త్రిభుజం ABC లో AB = AC. అయిన $\angle B = \angle C$ అని నిరూపించండి $AP \perp BC$ అయ్యేటట్లు AP ని గీయండి.

## 5.6 త్రిభుజాలలోని అసమానత్వములు

ఇప్పటి దాకా మనం త్రిభుజము లేదా త్రిభుజాల భుజాలు మరియు కోణాల సమానత్వం గురించి నేర్చుకున్నాం, కొన్ని సార్లు అసమానమైన చిత్రాలు వచ్చినప్పుడు వాటిని పోల్చవలసి వస్తుంది ఉదాహరణకు చిత్రం 5.41 (i) లో రేఖాఖండం AB పొడవు, రేఖాఖండం CD పొడవుకన్నా ఎక్కువ చిత్రం 5.41 (ii) లో , $\angle A$,$\angle B$ కన్నా పెద్దది.



చిత్రం **5.41**

ఇప్పుడు మనం ఒక త్రిభుజంలో అసమానంగా నున్న భుజాలు లేదా అసమానంగా నున్న కోణాల మధ్య ఏదైనా సంబంధం ఉందా? పరిక్షిద్దాం. దాని కొరకు కృత్యాన్ని చేద్దాం.

**కృత్యం :** ఒక డ్రాయింగ్ పేపరు పై B మరియు C అని రెండు గుండు సూదులను గుచ్చండి. ఆరెండింటిని ఒక దారంలో కట్టి అది త్రిభుజం యొక్క భుజం BC అయితే ఇంకొక దారంతో ఒక కొన C కీ కట్టి ఇంకొక కొనకు ఒక పెన్సిల్ ని కట్టండి. పెన్సిల్ ఉపయోగించి బిందువు A అని గుర్తించిన ΔABC ని గీయండి(చిత్రం 5.42). CAపై మరొక బిందువు A' ను పెన్సిల్‌తో గుర్తించండి ఈ బిందువు A బిందువు కు బయట పైపు వుండాలి (అది కొత్త స్థానం).

కావున A'C > AC (పొడవులను పోల్చిన)



చిత్రం **5.42**

A', B లను కలిపి త్రిభుజం A'BC ని ఏర్పరచండి ఇప్పుడు మీరు. ∠A'BC మరియు ∠ABC గురించి ఏమి చెప్పగలరు?

రెండు కోణాలను పోల్చండి మీరు ఏమి గమనించారు?

స్పష్టంగా ∠A'BC >∠ABC

ఇదేవిధంగా CA ను పొడిగించి దానిపై అనేక బిందువులను గుర్తించండి BC భుజంగా గుర్తించిన బిందువులను కలుపుతు త్రిభుజాలను గియండి. భుజం AC పొడవు పెరుగుతున్నప్పుడు (బిందువు A కు వివిధ స్థానాలు తీసుకుంటున్నప్పుడు) దానికి ఎదురుగానున్న కోణం అనగా ∠B కూడా పెరుగుతుంది.

ఇప్పుడు మనం ఇంకొక కృత్యం చేద్దాం

**కృత్యం :** ఒక విషమ బాహుత్రిభుజాన్ని నిర్మించాము (ఒకత్రిభుజంలో మూడుభుజాల పొడవులు వేర్వేరుగా వుంటాయి భుజాలుమాడువులను కొలవండి. కోణాలను కొలవండి మీరు ఏమి గమనించారు?).



చిత్రం **5.43**

చిత్రం 5.43 ΔABC పటంలో BC యుక్క పొడవుగల భుజం మరియు. AC తక్కువ పొడవుగల భుజం అదేవిధంగా ∠A పెద్దకోణం మరియు ∠B చిన్నకోణం మరికొన్ని త్రిభుజాలను తీసుకోని ఈ కృత్యాన్ని పునరావృతం చేయండి.

**సిద్ధాంతం 5.6 :** ఒక త్రిభుజంలో రెండు భుజాలు అసమానంగానున్న పెద్ద భుజానికి ఎదురుగానున్న కోణం పెద్దది.

చిత్రం 5.44 లో చూపినట్లు CA = CP అయ్యే విధంగా BC పై P' బిందువును తీసుకొని సిద్ధాంతాన్ని నిరూపించవచ్చు.

**కృత్యం :** AB రేఖా ఖండ మును గీయండి A కేంద్రంగా కొంతవ్యాసార్థంలో చాపమును గీయండి. దానిపై వేరు వేరు బిందువులు P, Q, R, S, T లను గుర్తించుండి.

ఈ బిందువులను A మరియు Bలలో కలపండి. (చిత్రం 5.44). మనం P బిందువునుండి T బిందువు వైపు కదులుతున్నప్పుడు $\angle A$ క్రమంగా పెద్దదవుతుంది. దానికి ఎదురుగా వుండే భుజం కొలతకూడా పెరుగుతూ ఉండడాన్ని గమనించవచ్చు. అనగా $\angle TAB > \angle SAB > \angle RAB > \angle QAB > \angle PAB$ మరియు TB > SB > RB > QB > PB.




చిత్రం 5.44

ఇప్పుడు వేరు వేరు కోణముల కొలతలు గల త్రిభుజమును గీయుము భుజాలపొడవులను కొలుచుము.(చిత్రం 5.45 ).

పెద్ద కోణానికి ఎదురుగావున్న భుజము పొడవుగా ఉండడాన్ని గమనించవచ్చును. చిత్రం 5.45 లో పెద్ద కోణం $\angle B$ మరియు దాని ఎదురుగానున్న పొడవైన భుజం. AC




చిత్రం 5.45

ఈ కృత్యాన్ని వివిధ త్రిభుజాల తో చేసి పై సిద్ధాంతము విపర్యయం సత్యమని గ్రహిస్తాము. అందువల్ల ఈ సిద్ధాంతం చూడండి

**సిద్ధాంతం 5.7 :** ఒక త్రిభుజంలో పెద్దకోణానికి ఎదురుగానున్న భుజము పొడవైనది.

ఈ సిద్ధాంతం మనం వ్యతితీక పద్దతి ద్వారా నిరూపించవచ్చును ఇప్పుడు

త్రిభుజం ABC గీసి వాటి భుజాల పొడవులు కొలవండి. దానిలో AB + BC, BC + AC మరియు AC + AB లను కనుగొని వాటినిమూడు భుజాలతో పోల్చండి మీరు ఏమిగమనిస్తారు??

AB + BC > AC, BC + AC > AB మరియు AC + AB > BC అఅని గమనిస్తారు ఈకృత్యం వివిధ త్రిభుజాలను తీసుకొని చేయడంద్వారా ఈ కింది సిద్ధాంతాన్ని రాబట్టవచ్చు

**సిద్ధాంతం 5.8 :** ఒక త్రిభుజంలో ఏవైనా రెండు భుజాల పొడవుల మొత్తము మూడవ భుజము పొడవుకన్నా ఎక్కువ.



చిత్రం **5.46**

చిత్రం 5.46 లో $\Delta ABC$ లో $AD=AC$ అయ్యేట్లు భుజం BA బిందువు D వద్దకు పొడిగింపబడినది $\angle BCD > \angle BDC$ అని $BA + AC > BC$ అని నిరూపించగలరా? పై సిద్ధాంతం నిరూపణ రాబట్టగలరా?

ఈ ఫలితాలపై ఆధారపడి ఇప్పుడు కొన్ని ఉదాహరణలు చూద్దాం .

**ఉదాహరణ 9:** $\Delta ABC$ లో $AD = AC$ అగునట్లు భుజం BC పై D ఒక బిందువు (చిత్రం 5.47). అయిన $AB > AD$ అని చూపండి.

**సాధన :** $\Delta DAC$ లో

| | | |
|---|---|---|
| | $AD= AC$ | (దత్తాంశం) |
| కాని | $\angle ADC= \angle ACD$ | (సమాన భుజాలకు ఎదురుగానున్న కోణాలు) |
| ఇప్పుడు, | $\angle ADC$, $\Delta ABD$ కి బాహ్య కోణం. | |
| కావున | $\angle ADC > \angle ABD$ | |
| లేదా | $\angle ACD > \angle ABD$ | |
| ఇట్టిభీ | $\angle ACB > \angle ABC$ | |
| అప్పుడు | $AB > AC$ | ($\Delta ABC$ లో పెద్దకోణానికి ఎదుట భుజం |
| లేదా | $AB > AD$ ($AD = AC$ కావున) | |



చిత్రం **5.47**

**అభ్యాసం 5.4**

(1) ఒక లంబకోన త్రిభుజములో కర్ణము అతి పొడవైన భుజమని నిరూపించండి

(2) పక్క పటం 5.48 లో $\Delta ABC$ లో భుజాలు AB,AC లు వరుసగా P, Q బిందువులకు పొడిగించబడినని ఇంకా $\angle PBC < \angle QCB$ అయిన $AC > AB$ అని చూపండి.



చిత్రం **5.48**

(3) చిత్రం 5.49 లో $\angle B < \angle A$ మరియు $\angle C < \angle D$ అయిన $AD < BC$ అని చూపండి.




చిత్రం **5.49**

(4) చతుర్భుజం ABCD లో AB అతిచిన్న భుజం మరియు CD అతి పొడవైన భుజం (చిత్రం 5.50).




చిత్రం 5.50

(5) చిత్రం 5.51 లో $PR > PQ$ మరియు $\angle QPR$ ను PS అయిన $\angle PSR > \angle PSQ$ అని చూపండి.




చిత్రం 5.51

(6) ఇచ్చిన సరళ రేఖకు ఒక బయటి బిందువునుండి గీసిన రేఖాఖం డంలో లంబరేఖాఖండమే అతి చిన్నది అని చూపండి.

**అభ్యాసం 5.5 (ఐచ్ఛికం)**

(1) ఒక $\Delta ABC$ లోనీ అన్ని శీర్షాలకు సమాన దూరంలో వుండేటట్లు లోపలవైపు ఒక బిందువును గుర్తించండి.

(2) ఒక త్రిభుజపు అన్ని భుజాలనుండి సమానదూరంలో వుండేటట్లు లోపలవైపు ఒక బిందువును గుర్తించండి

(3) ఒక పార్కులో జన సమూహం మూడు బిందువుల వద్ద కేంద్రీకరింపబడ్డారు (చిత్రం 5.52).

A: పిల్లల కోసం జారేబండ, ఉయ్యాలవున్నది

B: మానవ నిర్మిత కొలనుగలవైపు

C: వాహనాలు నిలబడేది, బయటకి పోవుప్రదేశంలో ఎక్కువ జనసమూహం కేంద్రీకృతం కావడానికి ఒక ఐస్‌క్రీం అంగడిని స్థాపించాలి.

(గమనిక : ఐస్‌క్రీం అంగడి A, B మరియు C లకు సమానదూరం లోవుండాలి)




చిత్రం 5.52

(4) షడ్భుజ ఆకృతి మరియు నక్షత్రాకారంలో నున్న ముగ్గులను (చిత్రం 5.53) (i) మరియు (ii) మీకు సాధ్యమైనన్ని ) 1 cm భుజము పొడవుగల సమబాహు త్రిభుజాలలో నింపండి ప్రతిదానిలో త్రిభుజాల సంఖ్య భుజాలసంఖ్య లెక్కించండి. దీనిలో ఎక్కువ త్రిభుజాలున్నాయి.




చిత్రం 5.53



## 5.7 సారాంశం :

ఈ అధ్యాయంలో కింది అంశాలను నేర్చుకున్నారు.

(1) సమరూప అకృతులు అనగా ఒకే ఆకారం మరియు పరిమాణము.

(2) ఒకే వ్యాసార్థం కలిగిన రెండు వృత్తాలు సర్వసమానము.

(3) భుజము కొలత ఒకటే అయిన రెండు చతురస్రాలు సర్వసమానము.

(4) $A \leftrightarrow P$, $B \leftrightarrow Q$ మరియు $C \leftrightarrow R$ సదృశంగావున్న త్రిభుజం ABC మరియుత్రిభుజం PQR లు సర్వసమానమైతే సాంకేతికంగా $\Delta ABC \cong \Delta PQR$ అనిచూపిస్తాము.

(5) ఒక త్రిభుజంలోని రెండు భుజాలు మరియు వాటి మధ్యకోణము మరొక త్రిభుజంలోని సదృశ భుజాలు, వాటిమధ్య కోణానికి సమానమైన ఆరెండు త్రిభుజాలు సర్వసమానాలు (భు.కో.భు సర్వసమానత్వ నియమము.)

(6) ఒక త్రిభుజంలోని రెండు కోణాలు, వాటి మధ్య భుజం వరుసగా రెండవ త్రిభుజంలోని సదృశ కోణాలు. వాటిమధ్య భుజానికి సమానమైన ఆ రెండు త్రిభుజాలు సర్వసమానాలు. (కో.భు.కో సర్వసమానత్వ నియమము)

(7) ఒక త్రిభుజములోని రెండు కోణాలు, ఒక భుజము మరొక త్రిభుజంలో రెండు కోణాలు, ఒక భుజము సదృశంగా సమానమైతే ఆ రెండు త్రిభుజాలు సర్వసమానము (కో.కో.భు సర్వసమానత్వ నియమం)

(8) ఒక త్రిభుజంలో సమాన కోణాలకు ఎదురుగా వున్న కోణాలు సమానం.

(9) ఒక త్రిభుజంలో సమాన కోణాలకు ఎదురుగా వున్న భుజాలు సమానం

(10) సమబాహుత్రిభుజంలో ప్రతి కోణం $60^\circ$.

(11) ఒక త్రిభుజంలోని మూడు భుజాలు వేరొక త్రిభుజంలోని సదృశ భుజాలకు సమాన మైతే ఆ రెండు త్రిభుజాలు సర్వసమానము. (భు.భు.భు సర్వసమాన నియమము.)

(12) రెండు లంబకోణ త్రిభుజాలలో ఒకదాని కర్ణము. భుజము వరుసగా వేరొక త్రిభుజంలోని కర్ణము సదృశ భుజాలకు సమానమైన ఆ రెండు త్రిభుజాలు సర్వసమానాలు. (లం. క. భు సర్వసమానత్వ నియమము).

(13) ఒక త్రిభుజంలో పెద్ద భుజానికి ఎదురుగావుండే కోణం పెద్దది.

(14) ఒక త్రిభుజంలో పెద్ద కోణానికి ఎదురుగావుండే భుజం పొడవైనది.

(15) త్రిభుజంలో ఏవైనారెండు భుజాలపొడవుల మొత్తం మూడవ భుజం పొడవు కన్నా ఎక్కువ.

## అధ్యాయం - 6

# నిర్మాణాలు

### 6.1 పరిచయం:

వెనుకటి అధ్యాయంలో రేఖాకృతితో సిద్ధాంతాలు సాధనలు లేదా అభ్యాసంలోని సమస్యలు సాధించడానికి సరైన కొలతలతో చిత్రాలను గీయవలసిన అవసరం లేదు. వాటిని మీ సందర్భాన్ని తెలుసుకోవడానికి మరియు సరైన కారణాలను ఇవ్వడానికి అనుకూలంగా ఇవ్వబడినవి. ఒక్కోసారి మనకు సరైన కొలతలున్న చిత్రాలను గీయాల్సిరావచ్చు. ఉదాహరణకు ఇల్లుకట్టడానికి బ్లూప్రింట్ (నీలినకాశ) ఉపకరణలు మరియు యంత్రంలోని వివిధ భాగాలను చూపించడానికి రోడ్డు విన్యాసాన్ని చూపడానికి సరైనవి అవసరమవుతాయి. ఈ చిత్రాలను గీయడానికి జామితీయ పరికరాలను అవసరం, మీ వద్ద వున్న జామితీయ పరికరాల పెట్టెలో ఈ కింది పరికరాలుండాలి.

**(i)** **స్కేలు (కొలబద్ద):** దీనికి ఒకవైపు మిల్లీ మీటర్లు, సెంటీమీటర్లలో గుర్తించబడి మరియు దానిరెండోవైపు అంగుళాలలో (ఇంచులలో) మరియు అంగుళాల విభాగాలలో గుర్తించబడివుండాలి.

**(ii)** **ఒక జత మూలమట్టాలలో** : ఒకటి $90^\circ$, $60^\circ$ మరియు $30^\circ$ కోణాలు మరియు మరొకదానిలో $90^\circ$, $45^\circ$ మరియు $45^\circ$ కోణాలు గల స్కేలు వుంటుంది.

**(iii)** **విభాగిని** : దీనికి కొలవడానికి సరిపడేటట్లు తీయగలగాలి

**(iv)** **వృత్తలేఖని** : దీనికి ఒక వైపు పెన్సిల్ బిగించగలిగేట్లుండాలి

**(v)** **కోణమానిని**

సాధారణంగా ఈ పరికరాలన్నీ జామితీయ నిర్మాణాలైన త్రిభుజం, వృత్తం, చతుర్భుజం, బహుభుజాకృతులు మొదలైనవి గీయడానికి అవసరమవుతాయి. అయితే జామితీయ పట నిర్మాణానికి ప్రధానంగా మనం రెండు పరికరాలను ఉపయోగించి, గీయవచ్చు. అవి కొలతలు లేని కొలబద్ద **(సరళరేఖా పట్టి)** మరియు వృత్తలేఖిని కొన్ని నిర్మాణాలను కొలవడానికి అవసరమైన కొలతలున్న కొలబద్ద మరియు కోణమానిని ఉపయోగించుకుంటాం. ఈ పాఠంలో కొన్ని అత్యవసర నిర్మాణాలుగా గుర్తించినవి వాటిని కొన్ని త్రిభుజ నిర్మాణంలో ఉపయోగించవల్సివుంటుంది.

## 6.2 మౌళిక నిర్మాణాలు (Basic Constructions)

ఆరవ తరగతిలో మీరు వృత్తం, రేఖాఖండం, లంబసమద్విఖండన రేఖ 30°, 45°, 60°, 90° మరియు 120° కోణాలు మరియు ఇచ్చిన కోణానికి కోణ సమద్విఖండన రేఖ, వీటిని సహేతుకమైన కారణాలు లేనిదే నిర్మించడం నేర్చుకున్నారు. ఈ అధ్యాయంలో కొన్ని నిర్మాణాలను విశ్లేషించి, నిర్మించి తగిన ఉపపత్తిద్వారా నిరూపిస్తారు.

**నిర్మాణం 6.1 : ఇచ్చిన కోణానికి కోణ సమద్వి ఖండన రేఖను నిర్మించుట**

ఇచ్చిన కోణం ABC కి కోణసమద్విఖండన రేఖ గీయండి.

**నిర్మాణ సోపానాలు :**

1. B కేంద్రంగా కొంత వ్యాసార్ధంతో BA, BC కిరణాలను D మరియు E బిందువుల వద్ద ఖండించేటట్లు చిత్రం [(6.1 (i) లో చూపినట్లు చాపంగీయండి].
2. DE పొడవులో సగంకంటే ఎక్కువ వ్యాసార్ధంతో, D మరియు E బిందువులు కేంద్రంగా ఒకే వ్యాసార్ధంతో చాపరేఖలు ఒక దానిని ఒకటి ఖండించే విధంగా గీసి, ఖండన బిందువు F గా గుర్తించండి.
3. BF కిరణాన్ని గీయండి (చిత్రం 6.1 (ii)] ∠ABC కోణసమద్విఖండన రేఖ అగును.




చిత్రం 6.1

ఈ నిర్మాణం తార్కికంగా నిరూపించిన విధానం పరిశీలిద్దాం.

DF మరియు EF లను కలపండి.

త్రిభుజం BEF మరియు BDF లలో

| | |
|---|---|
| BE = BD | [గీచిన చాపాల వ్యాసార్థాలు సమానం] |
| EF = DF | [సమాన వ్యాసార్థాలు] |
| BF = BF | [ఉమ్మడి భుజం] |
| $\therefore \Delta BEF \cong \Delta BDF$ | [భు.భు.భు. నియమం] |
| కావున, $\angle EBF = \angle DBF$ | [సదృశ కోణాలు] |

**నిర్మాణం 6.2 : ఇచ్చిన రేఖా ఖండానికి లంబ సమద్విఖండన రేఖను గీయుట.**

AB అనే రేఖాఖండం ఇవ్వబడినది. దీనికి లంబసమద్వి ఖండనరేఖను నిర్మించాలి.

**నిర్మాణ సోపానాలు :**




చిత్రం 6.2

1. AB రేఖా ఖండంలో సగం కన్నా ఎక్కువ వ్యాసార్ధం తీసుకొని A మరియు B లు కేంద్రంగా రేఖా ఖండానికి ఇరువైపులా చాపములు ఒకదానికొకటి ఖండించుకొనేటట్లు గీయాలి.
2. ఈ చాపరేఖలు P మరియు Q బిందువులవద్ద పరస్పరం ఖండించేటట్లు PQ ను కలపండి. చిత్రం 6.2]
3. PQ రేఖ, AB రేఖాఖండాన్ని M బిందువు వద్ద ఖండించాలి PMQ రేఖా AB రేఖా ఖండాన్ని ఖండించే లంబ సమద్విఖండన రేఖ అవుతుంది.

నిర్మాణ విధానములో AB రేఖకు లంబ సమద్విఖండన రేఖ ఎలా వస్తుంది? అని చూద్దాం. A మరియు B బిందువులను P మరియు Q బిందువులతో AP, AQ, BP మరియు BQ వచ్చేటట్లు కలపండి.

$\Delta$ PAQ మరియు PBQ లలో,

AP = BP [సమాన వ్యాసార్ధాలు]

AQ = BQ [సమాన వ్యాసార్ధాలు]

PQ = PQ [ఉమ్మడి భుజం]

$\therefore$ $\Delta PAQ \cong \Delta PBQ$ [భు.భు.భు. నియమం]

కావున, $\angle APM = \angle BPM$ [సర్వసమాన త్రిభుజముల అనురూప భాగములు]

$\Delta$ PMA మరియు PMB లలో

AP = BP [ముందు తీసుకున్నట్లు సమాన వ్యసార్ధాలు]

PM = PM [ఉమ్మడి భుజం]

$\angle APM = \angle BPM$ [నిరూపించబడినది]

$\therefore \Delta PMA \cong \Delta PMB$ [భు.భు.భు. నియమం]

కావున, AM = BM మరియు $\angle PMA = \angle PMB$

$\angle PMA + \angle PMB = 180°$ అయినది [రేఖీయద్వయం]

$\angle PMA = \angle PMB = 90°$

కావున, PM అంటే PMQ రేఖ AB రేఖా ఖండానికి లంబ సమద్విఖండన రేఖ అయినది.

**నిర్మాణం 6.3: ఇచ్చిన కిరణం యొక్క తొలి బిందువు వద్ద 60° కోణాన్ని నిర్మించుట.**

తొలి బిందువు A నుండి B కిరణాన్ని తీసుకుందాం [చిత్రం 6.3 (i) ]. AC కిరణం $\angle CAB = 60°$ ఉండేటట్లు AC కిరణాన్ని గీయడానికి కింది విధానాన్ని అనుసరిద్దాం.

**నిర్మాణ సోపానాలు :**

1. A బిందువు కేంద్రంగా సరైన వ్యాసార్థంతో ఒక చాపరేఖ AB కిరణం పై D బిందువు వద్ద ఖండించేటట్లు గీయండి.
2. D బిందువు కేంద్రంగా అదే వ్యాసార్థంతో మొదట చాపాన్ని E బిందువు వద్ద ఖండించేటట్లు మరొక చాపాన్ని గీయండి.
3. AC కిరణము E గుడా పోయేటట్లు గీస్తే మనకు కావలసిన కోణం $\angle CAB = 60°$ వస్తుంది (చిత్రం 6.3(ii)



చిత్రం 6.3

మనకు కావల్సిన నిర్మాణంను నిరూపించాలంటే చిత్రంలో DE ని కలపాలి. నిరూపన కింది విధంగా చేయవచ్చు.

తరువాత, AE = AD = DE [నిర్మాణం ప్రకారం]

$\Delta$ EAD ఒక సమబాహు త్రిభుజం మరియు $\angle EAD$ మరియు $\angle CAB$ లు రెండూ 60° కోణానికి సమానం.

**అభ్యాసం 6.1**

1. ఇచ్చిన కిరణానికి తొలిబిందువు వద్ద 90° కోణాన్ని నిర్మించి దాని నిర్మాణాన్ని నిరూపించండి.
2. ఇచ్చిన కిరణానికి తొలి బిందువు వద్ద 45° కోణాన్ని నిర్మించి మరియు దాని నిర్మాణాన్ని నిరూపించండి.
3. కింది కొలతలు గల కోణాలను నిర్మించండి.

   (i) 30° (ii) $22\frac{1}{2}°$ (iii) 15°
4. కింది కోణాలను నిర్మించి, వాటిని కోణమానితో కొలిచి పరిశీలించండి.

   (i) 75° (ii) 105° (iii) 135°
5. భుజం పొడవు ఇచ్చిన ఒక సమ బాహు త్రిభుజాన్ని గీసి దాని నిర్మాణాన్ని నిరూపించండి.

## 6.3 కొన్ని త్రిభుజాల నిర్మాణాలు

మనం ఇప్పటివరకు కొన్ని మౌళిక నిర్మాణాలను చేసి, వాటిని నిరూపించి, నిర్మాణాలను సమర్థించాం. ఇదివరకే క్రింది తరగతులలో నేర్చుకున్న త్రిభుజ నిర్మాణాలు చేద్దాం. అధ్యాయం 5లో నేర్చుకున్న రెండు సర్వసమాన త్రిభుజాల నియమాలైన భు.కో.భు, భు.భు.భు, కో.భు.కో మరియు లం.క,భు నియమాలను గుర్తు తెచ్చుకోండి.

ఒక త్రిభుజము,

(i) మూడు భుజాలను ఇచ్చినప్పుడు.

(ii) రెండు భుజాలు వాటి మధ్య కోణం ఇచ్చినప్పుడు

(iii) రెండుకోణాలు వాటి మధఆయ భుజం ఇచ్చినప్పుడు

(iv) లంబకోణము కర్ణము, మరొక భుజం ఇచ్చినప్పుడు.

త్రిభుజాల నిర్మాణం మీరు ఇంతకు ముందే 7వ తరగతిలో నేర్చుకున్నారు. ఇప్పుడు మరికొన్ని త్రిభుజ నిర్మాణాలను తీసుకుందాం.

త్రిభుజ నిర్మాణానికి కనీసం మూడు కొలతలు అవసరమని మనకు తెలుసు అయితే ఏ మూడు కొలతలు అన్ని సందర్భాలలో త్రిభుజాన్ని ఏర్పరచ లేవు ఉదాహరణకు రెండు భుజాలు మరియు ఒక కోణం (ఉమ్మడి కోణం కానిది) ఇస్తే మనం త్రిభుజాన్ని ఏకైకంగా నిర్మంచలేము.

**నిర్మాణం 6.4 : భూమి, భూకోణము మరియు మిగిలిన రెండు భుజాల మొత్తం ఇచ్చిన త్రిభుజం నిర్మించుట.**

**దత్తాంశం :** భూమి BC, భూకోణము $\angle B$ మరియు $AB + AC$ $\Delta$ ABC లో మిగిలిన రెండు భుజాల మొత్తం. ఇచ్చినప్పుడు $\Delta$ ABC ని నిర్మించడానికి.

**నిర్మాణ సోపానాలు :**

1. భూమి BC ని గీయండి మరియు B బిందువు నుండి భూకోణం $\angle XBC$ని నిర్మిచండి.
2. AB + AC కి BD రేఖా ఖండము సమానంగా వుండేటట్లు BX రేఖను ఖండించును.
3. DC ని కలిపి $\angle BDC$ కి సమానంగా వుండేటట్లు $\angle DCY$ గీయండి.
4. CY రేఖ BX ను A బిందువు వద్ద ఖండించేటట్లు చిత్రం 6.4 తరువాత ABC కావాల్సిన త్రిభుజము.



చిత్రం 6.4

మనకు కావాల్సిన త్రిభుజం ఎలా వస్తుందో చూద్దాం. భూమి BC మరియు $\angle B$ ని ఇచ్చినట్లు గీయండి

త్రిభుజం ACD లో

$\angle ACD = \angle ADC$ (గీయడంద్వారా)

$\therefore$ $AC = AD$ మరియు

ఇప్పుడు, $AB = BD - AD = BD - AC$

$\therefore$ $AB + AC = BD.$

**పర్యాయ పద్ధతి :**

పైన ఇచ్చిన రెండు సోపానాలు గీసి తరువాత CD రేఖకు PQ లంబ సమద్విఖండన రేఖను గీయండి. PQ లంబ సమసద్విఖండన రేఖ BD ని A బిందువు వద్ద ఖండించాలి, (చిత్రం 6.5) AC ని కలపండి కావాల్సిన త్రిభుజం వస్తుంది. A బిందువు CD భుజం పై గీసిన లంబ సమద్వి ఖండన రేఖ పై వుంది అనేదాన్ని గమనించండి. అందువల్ల AD=AC



చిత్రం 6.5

**గమనించండి** : $AB + AC \leq BC$ కాబట్టి త్రిభుజాన్ని గీయడానికి సాధ్యంకాదు.

**నిర్మాణం 6.5 : భూమి, భూకోణము మరియు మిగిలిన రెండు భుజాల బేధం ఇచ్చిన త్రిభుజం నిర్మించుట.**

$\Delta$ ABC లో BC, భూమిగా ఇచ్చి భూకోణం $\angle B$ మరియు మిగిలిన రెండు భుజాల బేధం $AB - AC$ లేదా $AC - AB$ వీటిని ఇచ్చినప్పుడు $\Delta$ ABC ని గీయాలి.

**సందర్భం** (i) : $AB > AC$ అయిన $AB - AC$ ఇచ్చినచో

**నిర్మాణ సోపానాలు :**

1. భూమి BC ని గీయండి B బిందువు $\angle XBC$ ని ఇచ్చిన కోణానికి సమానంగా గీయండి.
2. BX రేఖా ఖండము $AB - AC$ కి సమానంగా BD రేఖ పై గీయండి/
3. DC ని కిలి DC రేఖకు PQ లంబ సమద్విఖండ రేఖను గీయండి.
4. PQ లంబ సమద్వి ఖండన రేఖకు BX రేఖపై A బిందువు వద్ద ఖండించును. AC కలిపిన (చిత్రం6.6]



చిత్రం 6.6

ABC కావాల్సిన త్రిభుజమైనది. ఈ నిర్మాణము సందర్భం (i) లో వున్నట్లు నిరూపించబడినది.

పాదకోణాలు BC మరియు ∠B ఇచ్చినట్లే గీయడమైనది.

A బిందువు DC లంబార్ధక రేఖ పై ఉన్నది.

$\therefore \quad AD = AC$

కావున, $\quad BD = AB - AD = AB - AC$

**సందర్భం (ii) :** AB < AC అయిన AC – AB ఇచ్చిన చో

**నిర్మాణ సోపానాలు :**

1. సందర్భం (i) లో వున్నట్లు నిరూపించండి.
2. XB రేఖా ఖండము AC – AB కి సమానంగా BD రేఖ పై గీయండి.
3. DC ని కలి DC రేఖకు PQ లంబ సమద్విఖండ రేఖను గీయండి.
4. PQ లంబ సమద్వి ఖండన రేఖకు BX రేఖపై AC కలిపిన (చిత్రం 6.7]



చిత్రం 6.7

ABC కావాల్సిన త్రిభుజమైనది. ఈ నిర్మాణము సందర్భం (i) లో వున్నట్లు నిరూపించబడినది

**నిర్మాణం 6.6 : త్రిభుజ చుట్టుకొలత మరియు రెండు భూ కోణాలు ఇచ్చినప్పుడు త్రిభుజం నిర్మించడం.**

పాదకోణాలు ∠B మరియు ∠C AB + BC + CA ఇచ్చినచో ABC త్రిభుజాని నిర్మించాలి.

**నిర్మాణ సోపానాలు :**

1. XY రేఖా ఖండాన్ని AB + BC + CA పొడవుకు సమానంగా వుండేటట్లు గీయండి.
2. LXY కోణము ∠B కి సమానంగా వుండేటట్లు MYX కోణము ∠C కి సమానంగా గీయండి.
3. ∠LXY మరియు ∠MYX కోణాలను విభజించి రెండు కోణ సమద్వి ఖండాలుగా A బిందువు వద్ద ఖండించును (చిత్రం 6.8 (i) ].



చిత్రం 6.8(i)

4. AX భుజానికి PQ లంబ సమద్వి ఖండన రేఖను మరియు AY భుజానికి RS లంబ సమద్విఖండాన్ని గీయండి.

5. PQ భుజం XY భుజానికి B బిందువు వద్ద మరియు RS భుజానికి XY భుజాన్ని C బిందువు వద్ద ఖండించని. AB మరియు AC ని కలిపిన [చిత్రం 6.8 (ii) ].



చిత్రం 6.8(ii)

త్రిభుజం ABC కావాల్సిన త్రిభుజం.

ఈ నిర్మాణం నిరూపించడానికి మీరు B బిందువు AX భుజానికి PQ లంబ సమద్వి ఖండన రేఖ పై వుందని కగమనించండి. కావున.

$\therefore$ XB = AB

అదే విధంగా CY = AC అని చూపవచ్చు.

కావున BC + CA + AB = BC + XB + CY = XY

$\angle$BAX = $\angle$AXB [$\Delta$ AXB లో AB = XB]

మరియు $\angle$ABC = $\angle$BAX + $\angle$AXB = 2 $\angle$AXB = $\angle$LXY

అదే విధంగా $\angle$ACB = $\angle$MYX కావాలి

**ఉదాహరణ 1 :** $\angle$B = 60°, $\angle$C = 45° మరియు AB + BC + CA = 11 cm వుండేటట్లు ABC ని గీయండి.

**నిర్మాణ సోపానాలు :**

1. రేఖా ఖండం PQ = 11 cm (= AB + BC + CA) రేఖా ఖండం
2. P బిందువు వద్ద 60° కోణం మరియు Q బిందువు వద్ద 45° కోణం గీయండి.




చిత్రం 6.9

3. 60° మరియు 45° కోణాలను ఖండించి, కోణ సమద్విఖండన రేఖలు A బిందువు వద్ద ఖండిస్తాయి
4. AP భుజానికి DE లంబ సమద్విఖండన రేఖ PQ భుజము B వద్ద మరియు AQ భుజము GF లంబ సమద్విఖండన రేఖ PQ భుజాన్ని C వద్ద ఖండిస్తాయి.
5. AB మరియు AC ని కలిపిన (చిత్రం 6.9) ABC కావాల్సిన త్రిభుజం].

## అభ్యాసం 6.2

1. BC = 7 cm, $\angle$B = 75° మరియు AB + AC = 13 cm ఉండేటట్లు $\Delta$ ABC ని నిర్మించండి.
2. BC = 8 cm, $\angle$B = 45° మరియు AB – AC = 3.5 cm ఉండేటట్లు $\Delta$ ABC ని నిర్మించండి.
3. QR = 6 cm, $\angle$Q = 60° మరియు PR – PQ = 2 cm ఉండేటట్లు $\Delta$ PQR నిర్మించండి.
4. $\angle$Y = 30°, $\angle$Z = 90° మరియు XY + YZ + ZX = 11 cm ఉండేటట్లు XYZ త్రిభుజాన్ని గీయండి.
5. ఒక లంబకోణ త్రిభుజ పాదం 12 cm పొడవు దానికర్ణం మరియు మణక భుజం మొత్తం 18 cm అయిన త్రిభుజాన్ని గీయండి.

## 6.4 సారాంశం

ఈ అధ్యాయంలో మీరు, కలబద్ద మరియు కాంపాస్‌ను ఉపయోగించి, ఈ క్రింది నిర్మాణాలు చేశారు.

1. ఇచ్చిన కోణం గీయడం.
2. ఇచ్చిన రేఖా ఖండానికి లంబార్ధక రేఖ గీయడం.
3. 60° మొదలగు కోణం గీయడం.
4. త్రిభుజ పాదం, ఒక పాదకోణం మరియు మిగిలిన రెండు భుజాల మొత్తం ఇచ్చినప్పుడు త్రిభుజాన్ని గీయడం.
5. త్రిభుజపాదం, ఒక పాదకోణం మరియు మిగిలిన రెండు భుజాల వ్యత్యాసాలను ఇచ్చినప్పుడు త్రిభుజం గీయడం.
6. త్రిభుజం చుట్టుకొలత మరియు దాని రెండు పాదకోణాలను ఇచ్చినప్పుడు త్రిభుజం గీయడం.

## అధ్యాయం - 7

# చతుర్భుజాలు

## 7.1 పరిచయం

మీరు త్రిభుజ ధర్మాలగురించి 3 మరియు 5 వ అధ్యాయాలలో నేర్చుకున్నారు ఏవైనా మూడు సరేఖీయాలు కాని బిందువులను జతలుగా కలిపితే ఏర్పడేదే త్రిభుజమని తెలుసు. నాలుగు బిందువులను వివిధ పద్ధతులలో గుర్తించి, అని ఏమవుతాయో చూద్దాం:




చిత్రం 7.1

అన్ని బిందువులు సరేఖీయాలైతే అది రేఖాఖండం (చిత్రం 7.1 (i)) అనేదాన్ని గమనించండి. నాలుగు బిందువులలో మూడు సరేఖీయాలైతే త్రిభుజం అవుతుంది (చిత్రం 7.1 (ii)). నాలుగు బిందువులలో రెండు బిందువులకన్నా ఎక్కువ సరేఖీయాలు కానిచో, మనకు వచ్చేది నాలుగు భుజాలు గల ఆకారాలు. వీటినే చతుర్భుజాలు(చిత్రం 7.1 (iii)) మరియు 7.1 (iv)). పాఠ్యపుస్తకం లో 7.1 (iii) లో చతుర్భుజ పద్ధతి అని పరిగణిస్తాము. అయితే చిత్రం 7.1 (iv) పద్ధతికాదు.

ఒక చతుర్భుజంలో నాలుగు భుజాలు, నాలుగు కోణాలు, మరియు నాలుగు శీర్షాలు కలవు. (చిత్రం 7.2).




చిత్రం 7.2

సమతలంలో నాలుగు రేఖలతో ఏర్పడే సరళ సంవృత పటంను చతుర్భుజం అంటాము

చతుర్భుజం ABCD లో నాలుగు భుజాలు AB, BC, CD మరియు DA A,B,C,D నాలుగు శీర్షాలు $\angle$ A, $\angle$B, $\angle$C మరియు $\angle$D లు శీర్షాల వద్ద ఏర్పడిన నాలుగు కోణాలు.

ఎదుటి శీర్షాల జతలను కలిపితే వచ్చేవి A మరియు C ని కలపండి B మరియు D ని కలపండి

AC మరియు BD లను ABCD చతుర్భుజం యొక్క రెండు కర్ణాలు అంటాము.

ఈ అధ్యాయంలో చతుర్భుజాల రకాలు, వాటి లక్షణాలు మరియు ముఖ్యంగా సమాంతర చతుర్భుజాల గురించి ఎక్కువగా తెలుసుకుంటారు.

చతుర్భుజాల గురించి (లేదా సమాంతర చతుర్భుజాల గురించి) మనం ఎందుకు చదవాలి అని ఆలోచించవచ్చు మీ చుట్టు ఒక్కసారి చూస్తే చాలా వస్తువులు చతుర్భుజాకారంలో వుండడాన్ని గమనిస్తారు. ఉదాహరణకు నేల, గోడలు, పైకప్పు, తరగతి గదులు. కిటికీలు, చదవడానికి ఉపయోగించే బల్ల ముదలైనవి వాటిలో కొన్ని కింద ఇవ్వబడినవి (చిత్రం 7.3)




చిత్రం 7.3

మన చుట్టూ కనిపించే అనేక వస్తువుల విశేషమైన చతుర్భుజం అంటే దీర్ఘ చతురస్రం మనం సమాంతర చతుర్భుజం గురించి ఎక్కువ నేర్చుకుంటాం. ఎందుకంటే దీర్ఘ చతురస్రంకూడా ఒక సమాంతర చతుర్భుజమే మరియు సమాంతర చతుర్భుజం యొక్క అన్ని లక్షణాలు దీర్ఘ చతుస్రానికి సరిపోతాయి.

## 7.2 చతుర్భుజ కోణాల మొత్తం లక్షణాలు




చిత్రం 7.4

చతుర్భుజ కోణాల మొత్తం యొక్క లక్షణాలను గుర్తుచేసుకుందాం ఒక చతుర్భుజంలోని అన్ని కోణాల మొత్తం 360°. ఒక చతుర్భుజలో ఒక కర్ణం గీస్తే రెండు త్రిభుజాలుగా విభజించి, పదాన్ని పరీక్షిస్తాం.

ABCD చతుర్భుజంలో AC కర్ణం (చిత్రం 7.4 గమనించండి).

$\Delta$ ABC లోని మూడు కోణాల మొత్తం

$\angle CAB + \angle B + \angle BAC = 180^\circ$ (త్రిభుజంలోని మూడు కోణాల మొత్తం) ....... (1)

ఇదే విధంగా $\Delta$ ABC లో

$\angle CAD + \angle D + \angle DCA = 180^\circ$ ....... (2)

(i) మరియు (ii) లను కూడగా

$\angle DAC + \angle ACD + \angle D + \angle CAB + \angle ACB + \angle B = 180^\circ + 180^\circ = 360^\circ$

కాని $\angle DAC + \angle CAB = \angle A$ మరియు $\angle ACD + \angle ACB = \angle C$

కావున $\angle A + \angle D + \angle B + \angle C = 360^\circ$ అయినది

అంటే చతుర్భుజంలోని అన్ని కోణాల మొత్తం 360° లేదా 4 లంబకోణాలు

## 7.3 చతుర్భుజాల – రకాలు

కింది ఇవ్వబడిన చతుర్భుజాలను పరిశీలించండి




చిత్రం 7.5

**గమనించండి :**

- చిత్రం 7.5 (i) లో ABCD ఒక చతుర్భుజం మరియు ఒక జత ఎదుటి భుజాలు AB మరియు CD సమాంతరంగా ఉన్నాయి అలాంటి చతుర్భుజాలను ట్రెపీజియం (సమాంతర చతుర్భుజం) అంటాము.
- చిత్రం 7.5 (ii), (iii), (iv) మరియు (v) లలో చతుర్భుజంలో రెండు జతల ఎదుటి భుజాలు సమాంతరాలుగా ఉన్నాయి ఇటువంటి చతుర్భుజాలను సమాంతర చతుర్భుజాలు అంటాము. అని గుర్తు చేసుకోండి. అందు వల్ల చిత్రం 7.5 (ii) PQRS ఒక సమాంతర చతుర్భుజం.
- చిత్రం 7.5 (iii) లో సమాంతర చతుర్భుజం MNRS యొక్క కోణాలలో ఒక కోణము $\angle$ M లంబ కోణమైనది. ఈ విశేషమైన సమాంతర చతుర్భుజాన్ని ఏమని పిలుస్తారు. గుర్తుచేసుకోవడానికి ప్రయత్నించండి. దానిని దీర్ఘ చతురస్రం అని అంటారు.
- చిత్రం7.5(iv)సమాంతరచతుర్భుజంలోఅన్నిభుజాలుసమానమైనచోవజ్రాకృతిఅని(రాంబస్) అంటారు అని మనకు తెలుసు.
- చిత్రం 7.5 (v) సమాంతర చతుర్భుజం ABCD లో $\angle A = 90°$ మరియు అన్ని భుజాలు సమానమైన దానిని చతురస్రం అంటారు.
- చిత్రం 7.5 (vi) ABCD చతుర్భుజంలో రెండు జతల భుజాలు సమానం AD = CD మరియు AB = CB అయినవి అంటే దీనిని గాలిపటం అంటాము.

  చతురస్రము, దీర్ఘ చతురస్రము మరియు వజ్రాకృతి అన్ని కూడా సమాంతర చతుర్భుజాలు అనేదాన్ని గమనించండి.
- ఒక చతురస్రం, దీర్ఘచతురస్రం మరియు వజ్రాకృతి అవుతుంది
- ఒక సమాంతర చతుర్భుజము ట్రెపీజయం అవుతుంది.
- ఒక గాలిపటం సమాంతర చతుర్భుజం కాదు.
- ఒక ట్రెపీజియం సమాంతర చతుర్భుజం కాదు.

  (ట్రెపీజయం లో ఒక జత ఎదుటి భుజాలు మాత్రం సమాంతరంగా వుంటాయి సమాంతర చతుర్భుజం కావాలంటే రెండు జతల భుజాలు సమాంతరంగావుండాలి)

  ఒక దీర్ఘచతురస్రం లేదా వజ్రాకృతి చతురస్రంకాదు.

చిత్రం 7.6 చూసిన దీర్ఘ చతురస్రము మరియు సమాంతర చతుర్భుజానికి ఒకే చుట్టుకొలత 14cm అయినవి.




చిత్రం 7.6

ఇక్కడ సమాంతర చతుర్భుజవైశాల్యం DP × AB మరియు దీర్ఘ చతురస్రవైశాల్యం AB × AD కంటే తక్కువ వుంటుంది. కారణం DP < AD. సామాన్యంగా స్వీట్స్ అమ్మే వ్యాపారులు బర్ఫీలను సమాంతర చతుర్భుజాకారంలో కత్తిరిస్తారు ఎందుకంటే ఒకే తట్టలో (లేదా డబ్బాలో) ఎక్కువ బర్ఫీలను నింపవచ్చు (బర్ఫీ చతుర్భుజం గురించి నేర్చుకున్న లక్షణాలను ఇప్పుడు గుర్తు చేసుకుందాం)

## 7.4. సమాంతర చతుర్భుజం లక్షణాలు

ఒక కృత్యం చేద్దాం. ఒక సమాంతర చతుర్భుజాకారంలో ఒక కాగితాన్నికత్తిరించండి(చిత్రం7.7).రెండు త్రిభుజాలు వస్తాయి ఈ రెండు త్రిభుజాలగురించి ఏమిచెబుతారు?




చిత్రం 7.7

ఒక త్రిభుజంపైన మరొక త్రిభుజాన్ని ఉంచండి ఆవసరమైతే తిప్పండి. మీరు ఏమి గమనించారు? రెండు త్రిభుజాలు సర్వసమానమైనదాన్ని గమనించండి.

మరికొన్ని సమాంతర చతుర్భుజాలను తీసుకొని ఈ ఫలితాన్ని పరిశీలించండి దీనికొరకు ప్రతిసారి ఒక కర్ణము సమాంతర చతుర్భుజాన్ని రెండుసర్వసమాన త్రిభుజాలుగా విభజిస్తుంది అనేదాన్ని మీరు గమనించండి.

**సిద్ధాంతం 7.1 :** సమాంతర చతుర్భుజమును కర్ణము రెండు సర్వసమాన త్రిభుజాలుగా విభజిస్తుంది

**సాధన :** ABCD సమాంతర చతుర్భుజం AC దాని కర్ణం అవుతుంది




చిత్రం 7.8

(చిత్రం 7.8). సమాంతర చతుర్భుజం ABCD ని కర్ణం AC రెండు త్రిభుజాలు $\Delta$ ABC మరియు $\Delta$CDA లుగా విభజిస్తుంది ఈ రెండు త్రిభుజాలు సర్వసమానమని నిరూపించాలి.

$\Delta$ ABC మరియు $\Delta$ CDA లలో

BC || AD మరియు AC తిర్యగ్రేఖ కావున

$\angle$ BCA = $\angle$ DAC (ఏకాంతర కోణాలు)

ఐతే AB || DC మరియు AC తిర్యగ్రేఖ కావున.

$\angle$ BAC = $\angle$ DCA (ఏకాంతరకోణాలు)

మరియు AC = CA (ఉమ్మడి భుజం)

అందువల్ల $\Delta$ ABC $\cong$ $\Delta$ CDA (కో.భు.కొ నియమం)

లేదా కర్ణం AC సమాంతర చతుర్భుజం ABCD ని $\Delta$ ABC మరియు $\Delta$ CAD అనే రెండు సర్వసమాన త్రిభుజాలుగా విభజిస్తుంది.

ఇప్పుడు ABCD సమాంతర చతుర్భుజం లోని ఎదుటి భుజాలు సమానమని కొలిచిన మీరు ఏమి గమనించారు.

AB = DC మరియు AD = BC అని కనుక్కోగలరు

ఇది సమాంతర చతుర్భుజం యొక్క మరొక లక్షణం దీనిని ఈ కింది విధంగా నిరూపించవచ్చు.

**సిద్ధాంతం 7.2 :** ఒక సమాంతర చతుర్భుజంలో ఎదుటి భుజాలు సమానము.

సమాంతర చతుర్భుజపు ఒకకర్ణము సమాంతర చతుర్భుజాన్ని రెండు సర్వసమానత్రిభుజాలుగా విభజిస్తుందని ఇంతకు ముందే చూశారు ఆ త్రిభుజాలు సదృశ భుజాల గురించి మీరేమి చెప్పగలరు? అవిసమానం.

అందువల్ల AB = DC మరియు AD = BC ఇప్పుడు ఈ ఫలితాంశపు విలోమము ఏమి? సిద్ధాంతం యొక్క విపర్యయం ను సాధిస్తాం దాని విలోమం ఏమని మీకు ముందే తెలుసు అందువల్ల సిద్ధాంతం 7.2 ను ఈ కిందివిధంగా నిరూపిద్దాం.

ఒక చతుర్భుజం సమాంతర చతుర్భుజమయితే దాని ప్రతి ఒక్క జత ఎదుట భుజాలు సమానమవుతాయి అందువల్ల దీనివిలోమము.

**సిద్ధాంతం 7.3 :** ఒక చతుర్భుజంలోని ప్రతిజత ఎదుటి భుజాల సమానమైతే అది సమాంతర చతుర్భుజము అవుతుంది ఎలా అని కారణం చెప్పగలరా?

చతుర్భుజం ABCD లో AB = CD మరియు

AD = BC అని (చిత్రం 7.9).

కర్ణం AC ని గీయండి.

స్పష్టంగా $\Delta ABC \cong \Delta CDA$ (ఎలా)

$\angle BAC = \angle DCA$

మరియు $\angle BCA = \angle DAC$ (ఎలా?)



చిత్రం **7.9**

ABCD ఒక సమాంతర చతుర్భుజం అని మీరు చెప్పవచ్చా ఎలా?

సమాంతర చతతుర్భుజంలో రెండు జతల ఎదుట భుజాలు సమానమని విపర్యయం చతుర్భుజంలో రెండు జతల ఎదుటి భుజాలు సమానం అయితే, అది సమాంతర చతుర్భుజము అవుతుంది. ఇదే ఫలితాన్ని

ఎదుటి కోణాలను జతలకు అన్వయించవచ్చా?

ఒక సమాంతర చతుర్భుజాన్ని, గీసి దాని కోణాలను కొలిచి, ఏమి గమనిస్తావు? ప్రతి ఒక్క జత ఎదుటికోణాలు సమానం

ఇంకా కొన్ని సమాంతర చతుర్భుజాలను తీసుకొని ఈ కృత్యాన్ని చేయండి ఈ కింది చూపిన ఫలితాన్ని సాంధించగలము.

**సిద్ధాంతం 7.4 :** ఒక సమాంతర చతుర్భుజలో అభిముఖ కోణాలు సమానం. దీని విలోమం కూడా సరియైనదా? అవును ఒక చతుర్భుజములో ని కోణాల మొత్తం లక్షణాలు మరియు తిర్యగ్రేఖ సమాంతర రేఖలను ఖండించినప్పుడు వచ్చే ఫలితమును ఉపయోగించి, దీని విలోమము కూడా సరైనదే అని మనకు కనిపిస్తుంది. అందువల్ల మనకు ఈ కింది సిద్ధాంతం వస్తుంది.

**సిద్ధాంతం 7.5 :** ఒక చతుర్భుజంలో ప్రతిఒక్క జత ఎదుటి కోణాలు సమానంగావుంటే అది సమాంతర చతుర్భుజం అవుతుంది.

సమాంతర చతుర్భుజం యొక్క మరొక లక్షణం ఇప్పుడు నేర్చుకుందాం. ABCD సమాంతర చతుర్భుజం గీయాలి రెండు కర్ణాలు 'O' బిందువు వద్ద ఖండించేట్లు గీయాలి (చిత్రం 7.10).

OA, OB, OC మరియు OD ని కొలచిన మీరు ఏమిగమనించారు.

OA = OC మరియు OB = OD అయినదాన్ని గమనించండి లేదా రెండు కర్ణాలు

'O' మధ్యబిందువు అయినది అందువల్ల మనకు ఈ కింది ప్రమేయం వుంది.



చిత్రం 7.10

**సిద్ధాంతం 7.6 :** సమాంతర చతుర్భుజ కర్ణాలు పరస్పరము సమద్విఖండన చేసుకుంటాయి

ఒక చతుర్భుజంలోని కర్ణాలు పరస్పరం ఖండించుకుంటే ఏమవుతుంది? అది సమాంతర చతుర్భుజమవుతుందా? నిజానికి ఇది సత్యం

ఈ ఫలితము సిద్ధాంతం 7.6 కి విలోమం అది కిందివిధంగావుంది

**సిద్ధాంతం 7.7 :** ఒక చతుర్భుజంలోని కర్ణాలు పరస్పరం సమద్విఖండన చేసుకుంటే అది సమాంతర చతుర్భుజం అవుతుంది.



చిత్రం 7.11

ఈ ఫలితానికి కింది కారణాలు ఇవ్వవచ్చు.

చిత్రం 7.11 లో OA = OC మరియు OB = OD

అయినదాన్ని గమనించండి

అందువల్ల $\Delta AOB \cong \Delta COD$ (ఎలా)

$\angle ABO = \angle CDO$ (ఎలా)

దీనితో $AB \parallel CD$ అని లభిస్తుంది

అదేవిధంగా $BC \parallel AD$

అందు వల్ల ABCD క సమాంతర చతుర్భుజం ఇప్పుడు కొన్ని ఉదాహరణలను తీసుకుందాం.

**ఉదాహరణం 1:** దీర్ఘ చతురస్రంలోని ప్రతికోణము ఒక లంబకోణమని నిరూపించండి.

**సాధన :** దీర్ఘచతురస్రం అంటే ఏమి అనేదాన్ని గుర్తుతెచ్చుకుందాం దీర్ఘచతురస్రం ఒక కోణం లంబకోణము అయివుండి ఒక సమాంతర చతుర్భుజం.



చిత్రం 7.12

ABCD ఒక దీర్ఘచతురస్రం అయితే $\angle A = 90°$ అయిన.

$\angle B = \angle C = \angle D = 90^0$ అని మనం చూపాలి.

$AD \parallel BC$ మరియు AB తిర్యగ్రేఖ

కావున $\angle A + \angle B = 180°$

(తిర్యగ్రేఖకు ఒకేవైపునగల అంతర కోణాలమొత్తం)

కాని $\angle A = 90°$

అందువల్ల $\angle B = 180^0 - \angle A = 180^0 - 90^0 = 90^0$

ఇప్పుడు $\angle C = \angle A$ మరియు $\angle D = \angle B$ (సమాంతర చతుర్భుజపు ఎదుటికోణాలు)

కావున $\angle C = 90^0$ మరియు $\angle D = 90^0$

అందుచేత దీర్ఘ చతురస్రంలో ప్రతికోణము లంబకోణము.

**ఉదాహరణం : 2:** రాంబస్ లోని కర్ణాలు పరస్పరం లంబం గావుంటాయిని చూపండి

ABCD ఒక రాంబస్ అనుకుంటే (చిత్రం 7.13).



చిత్రం 7.13

AB = BC = CD = DA అని మీకు తెలుసు (ఎలా?)

$\Delta$ AOD మరియు $\Delta$ COD లలో

OA = OC (సమాంతర చతుర్భుజం యొక్క కర్ణాలు సమద్విఖండనచేసుకుంటాయి.)

OD = OD (ఉమ్మడిభుజం)

AD = CD

కావున $\Delta AOD \cong \Delta COD$ (భు.భు.భు. సర్వసమాన నియమము)

$\angle AOD = \angle COD$ (స.త్రి.అ.భు)

అయితే $\angle AOD + \angle COD = 180°$ (రేఖ ద్వయం)

కావున $2\angle AOD = 180^0$

$\angle AOD = 90°$

అందువల్ల రాంబస్ కర్ణాలు పరస్పరం లంబాలు.

**ఉదాహరణం 3 :** ABC ఒక సమద్విబాహు త్రిభుజంలో AB = AC అయినది బాహ్యకోణం PAC ని AD సమద్విఖండించును మరియు CD || AB (చిత్రం 7.14). (i) $\angle DAC = \angle BCA$ మరియు (ii) ABCD ఒక సమాంతర చతుర్భుజం అనిచూపండి.

**సాధన :** $\Delta$ ABC సమద్విబాహుత్రిభుజం

AB = AC (దత్తాంశం)

కావున $\angle ABC = \angle ACB$ (సమానభుజాలకు ఎదురుగావున్న కోణాలుసమానం)

$\angle$ PAC = $\angle$ ABC + $\angle$ ACB (త్రిభుజబాహ్యకోణం)

లేదా $\angle$ PAC = 2 $\angle$ ACB ............ (1)

$\angle$ PAC ని AD సమద్విఖండించును.

కావున $\angle$ PAC = 2 $\angle$ DAC ............ (2)

కావున 2 $\angle$ DAC= 2 $\angle$ ACB

(లేదా $\angle$ DAC =$\angle$ ACB

(ii) ఇప్పుడు ఈ సమానకోణాల జత ఒక జత ఎదుటికోణాలవుతాయి ఇక్కడ BC మరియు AD సమాంతరరేఖలను తిర్యగ్రేఖ AC ఖండిస్తుంది.



చిత్రం 7.14

కావున BC || AD

అలానే BA || CD (దత్తాంశం)

ఇప్పుడు ABCD చతుర్భుజపు రెండు జతల ఎదుటి భుజాలు సమాంతరంగావున్నాయి

అందువల్ల ABCD ఒక సమాంతర చతుర్భుజం.

**ఉదాహరణం : 4** *l* మరియు *m* లు సమాంతరరేఖలను తిర్యగ్రేఖ *p* ఖండిస్తుంది (చిత్రం 7.15).

అంతరకోణాల కోణసమద్వి ఖండనలతో చతుర్భుజం ఏర్పడును. దానిని ఒక దీర్ఘ చతురస్రమని చూపండి.

**సాధన :** PS || QR తిర్యగ్రేఖ *p* సమాంతర రేఖలను క్రమంగా A మరియు B ఖండిస్తుంది

$\angle$ PAC మరియు $\angle$ ACQ లు కోణసమద్విఖండరేఖలు B వద్ద ఖండించును $\angle$ ACR మరియు $\angle$ SAC లు కోణ సమద్విఖండనరేఖలు D వద్ద ఖండించును.

ABCD చతుర్భుజం ఒక దీర్ఘచతురస్రం అని చూపాలి

$\angle$PAC = $\angle$ACR (ఏకాంతర కోణాలు *l* || *m* మరియు *p* తిర్యగ్రేఖ)



చిత్రం 7.15

కావున $\frac{1}{2}\angle$ PAC = $\frac{1}{2}\angle$ ACR

అయితే$\angle$ BAC = $\angle$ ACD

ఇవి ఒక జత పర్యాయకోణాలు AB మరియు DC రేఖల తిర్యగ్రేఖ AC మరియు ఈ రెండు కోణాలు సమానంగావున్నాయి.

కావున AB || DC

అలాగే BC || AD ($\angle$ ACB మరియు $\angle$ CAD లను తీసుకున్నప్పుడు)

అందువల్ల ABCD చతుర్భుజం ఒక సమాంతర చతుర్భుజం

కావున $\angle PAC + \angle CAS = 180^0$ (రేఖాయుగ్మాలు)

$\frac{1}{2}\angle PAC + \frac{1}{2}\angle CAS = \frac{1}{2} \times 180^0 = 90^0$

$\angle BAC + \angle CAD = 90^0$

లేదా $\angle BAD = 90^0$

కావున ABCD లో ఒక్క కోణం $90^0$ వుండే ఒక సమాంతర చతుర్భుజం.

కావున, ABCD ఒక దీర్ఘచతురస్రం.

**ఉదాహరణ : 5** ఒక సమాంతర చతుర్భుజము కోణసమద్విఖండనరేఖలు దీర్ఘచతురస్రాన్ని ఏర్పరుస్తాయిని చూపండి.

**సాధన :** ABCD సమాంతర చతుర్భుజం $\angle A$ $\angle B$, $\angle C$ మరియు $\angle C$, $\angle D$ యొక్క కోణ సమద్విఖండన రేఖలు P, Q, R, S బిందువుల వద్ద ఖండించుకొని చతుర్భుజాన్ని ఏర్పరుస్తాయి (చిత్రం 7.16).



చిత్రం 7.16

$\Delta$ ASD లో మీరు ఏమి గమనించారు?

$\angle D$ ని DS సమద్విఖండిస్తుంది మరియు $\angle A$ ను AS సమద్విఖండిస్తుంది.

కావున $\angle DAS + \angle ADS = \frac{1}{2}\angle A + \frac{1}{2}\angle D$

$= \frac{1}{2}(\angle A + \angle D)$

$= \frac{1}{2} \times 180^\circ$ ($\angle$ A మరియు $\angle$ D లు తిర్యగ్రేఖ ఒకే వైపునవున్న అంతర కోణాలు)

$= 90^\circ$

అలాగే $\angle DAS + \angle ADS + \angle DSA = 180^0$ (త్రిభుజకోణాల మొత్తం)

లేదా $90^0 + \angle DSA = 180^0$

లేదా $\angle DSA = 90^0$ ($\angle DSA$ మరియు $\angle PSR$ శీర్షాభిముఖ కోణాలు)

$\angle PSR = 90^0$

అదేవిధంగా $\angle APB = 90^0$ లేదా $\angle SPQ = 90^0$ అని చూపవచ్చు

($\angle DAS$ లో చూపిన విధంగా)

$\angle PQR = 90^0$ మరియు $\angle SRQ = 90^0$

అందువల్ల PQRS ఒక చతుర్భుజం దీనిలో అన్ని కోణాలు లంబకోణాలు దీనిని దీర్ఘ చతురస్రం అని చెప్పవచ్చా? దానిని పరీక్షిద్దాం.

$\angle PSR = \angle PQR = 90^0$ మరియు $\angle SPQ = \angle SRQ = 90^0$ అని చూపించాం. అందువల్ల రెండు జతల ఎదుట కోణాలు సమానం.

కావున PQRS ఒక సమాంతర చతుర్భుజం దీనిలో ఒక కోణం (అన్నికోణాలు) $90^0$ అయినవి. కావున PQRS ఒక దీర్ఘచతురస్రం.

## 7.5 ఒక చతుర్భుజము సమాంతర చతుర్భుజం కావడానికి మరొక నియమము

సమాంతర చతుర్భుజం యొక్క లక్షణాలను మీరు ఈ అధ్యాయంలో నేర్చుకున్నారు. ఒక చతుర్భుజంలో ఏదైనా ఒక లక్షణము సరిపోయినచో, అది సమాంతర చతుర్భుజం అవుతుంది అనేదాన్ని కూడా మీరు పరీక్షించారు.

ఒక చతుర్భుజము సమాంతర చతుర్భుజం కావాలంటే కావలసిన మరొక కనిష్ఠ నియమము ఇప్పుడు నేర్చుకుందాం దీనిని ఒక సిద్ధాంతంగా నిరూపిద్దాం. అది ఈ కిందివిధంగావుంది.

**సిద్ధాంతం 7.8 : చతుర్భుజం ఒక జత ఎదుటభుజాలు సమానమైన, మరియు సమాంతరమైన అది సమాంతర చతుర్భుజం అవుతుంది.**




చిత్రం 7.17

చిత్రం 7.17 లో. $AB = CD$ మరియు $AB \parallel CD$ అయినది AC ని గీస్తాం భు.కో.భు సర్వసమానత్వనియమం ప్రకారం $\Delta ABC \cong \Delta CDA$ అని మీరు చూపవచ్చు.

కావున $BC \parallel AD$ (ఎందుకు?)

సమాంతర చతుర్భుజం యొక్క ఈ లక్షణాలను అన్వయించడానికి ఒక ఉదాహరణను తీసుకుందాం.

**ఉదాహరణ 6 :** ABCD ఒక సమాంతర చతుర్భుజం AB మరియు CD ఎదుట భుజాల మధ్య బిందువులు క్రమంగా P Q అయినవి(చిత్రం 7.18). AQ DP ని S బిందువు వద్ద BQ CP ని R బిందువు వద్ద ఖండించిన

(i) APCQ ఒక సమాంతర చతుర్భుజం

(ii) DPBQ ఒక సమాంతర చతుర్భుజం

(iii) PSQR ఒక సమాంతర చతుర్భుజం అని చూపండి.




చిత్రం 7.18

**సాధన :** చతుర్భుజం APCQ లో

AP || QC (AB || CD అయిన) ......... (1)

$AP=\frac{1}{2}AB,\ CQ=\frac{1}{2}CD$ (దత్తాంశం)

AB = CD (ఎలా)

కావున AP = QC .......... (2)

అందుచే APCQ ఒక సమాంతర చతుర్భుజం

((1) మరియు (2) నుండి మరియు సిద్ధాంతం 7.8 నుండి)

(ii) అదే విధంగా DPBQ చతుర్భుజం

ఎందుకంటే DQ || PB మరియు DQ = PB

(iii) చతుర్భుజం PSQR లో

SP || QR (DP యొక్క ఒక భాగం మరియు SP మరియు QB యొక్క ఒక భాగం QR అయినది)

అదేవిధంగా SQ || PR

కావున PSQR ఒక సమాంతర చతుర్భుజం

## అభ్యాసం 7.1

1. ఒక చతుర్భుజంలోని కోణాల నిష్పత్తి 3 : 5 : 9 : 13 అయిన ఆ అన్ని కోణాలను కనుక్కోండి.

2. ఒక సమాంతర చతుర్భుజం కర్ణాలుసమానమ్మైన అది దీర్ఘచతురస్రం అవుతుంది. అని చూపండి.

3. ఒక చతుర్భుజంలోని కర్ణాలు పరస్పరం లంబ సమద్విఖండన చేసుకొన్నచో అది రాంబస్ అని చూపండి.

4. ఒక చతురస్రం యొక్క కర్ణాలు పరస్పరం లంబ సమద్విఖండన చేసుకుంటే పొడవుసమా నమవుతాయని చూపండి.

5. ఒక చతురస్రం యొక్క కర్ణాలు సమానం మరియు పరస్పరం లంబ సమద్విఖండన చేస్తున్నచో, దానిని చతురస్రం అని చూపండి.

6. సమాంతర చతుర్భుజం ABCD యొక్క కర్ణం AC, $\angle$ A ని సమద్విఖండన చేస్తుంది. (చిత్రం 7.19).

   (i) అది $\angle$ C కూడాసమద్విఖండన చేయును

   (ii) ABCD ఒక వజ్రాకృతి అని చూపండి.



చిత్రం 7.19

7. ABCD ఒక రాంబస్ AC కర్ణము $\angle$A మరియు $\angle$C సమద్విఖండనచేయును మరియు BD కర్ణం $\angle$B, $\angle$D సమద్విఖండన చేస్తుందని చూపండి.

8. ABCD ఒక దీర్ఘచతురస్రం,. AC కర్ణము $\angle$ A మరియు $\angle$ C ని సమద్విఖండన చేసినచో

   (i) ABCD ఒక చతురస్రం

   (ii) BD కర్ణము $\angle$ B మరియు $\angle$ D ని సమద్విఖండన చేయునని చూపండి.

9. ABCD సమాంతర చతుర్భుజంలో DP = BQ అయ్యేటట్లు కర్ణం BD పై P మరియు Q రెండు బిందువులను తీసుకొని ( చిత్రం 7.20).

   (i) $\Delta$ APD $\cong$ $\Delta$ CQB

   (ii) AP = CQ

   (iii) $\Delta$ AQB $\cong$ $\Delta$ CPD

   (iv) AQ = CP

   (v) APCQ ఒక సమాంతర చతుర్భుజం అని చూపండి.



చిత్రం 7.20

10. ABCD ఒక సమాంతర చతుర్భుజం AP మరియు CQ లు శీర్షాలు A మరియు C నుండి కర్ణం BD పై గీచి లంబాలు (చిత్రం 7.21) అయిన.

(i) $\Delta\, APB \cong \Delta\, CQD$

(ii) AP = CQ అనిచూపండి.




చిత్రం 7.21

11. $\Delta$ ABC మరియు $\Delta$ DEF లలో AB = DE, AB || DE, BC = EF మరియు BC || EF శీర్షాలు A, B మరియు C లు వరుసగా D, E మరియు F లకుకలుపబడినవి (చిత్రం 7.22) అయిన.

(i) ABED ఒక సమాంతర చతుర్భుజం

(ii) BEFC ఒక సమాంతర చతుర్భుజం

(iii) AD || CF మరియు AD = CF

(iv) ACFD ఒక సమాంతర చతుర్భుజం

(v) AC = DF

(vi) $\Delta\, ABC \cong \Delta\, DEF$ అని చూపండి.




చిత్రం 7.22

12. ABCD ఒక ట్రెపీజియం లో AB||CD మరియు AD = BC అయిన (చిత్రం 7.23).

(i) $\angle A = \angle B$

(ii) $\angle C = \angle D$

(iii) $\Delta\, ABC \cong \Delta\, BAD$

(iv) కర్ణం AC = కర్ణం BD అని చూపండి.




చిత్రం 7.23

[గమనిక : AB ని పొడిగించిన. C ద్వారా DA కి సమాంతరంగా ఒక రేఖను గీయండి ఇది AB ని పొడిగించిన రేఖను E వద్ద ఖండించును.

## 7.6 మధ్య బిందువుల సిద్ధాంతం

త్రిభుజాలు మరియు చతుర్భుజాల ధర్మాలను తెలుసుకున్నాం త్రిభుజ భుజాల మధ్య బిందువుల అధారంగా, మనం మరికొన్ని నూతన సంబంధాలను రాబడదాం. ఈ క్రింది కృత్యాన్ని చేద్దాం.

ABC త్రిభుజం గీయండి. AB మరియు AC మధ్యబిందువుగా E మరియు F లు గుర్తించండి.



చిత్రం 7.24

EF మరియు BC ని కొలవండి $\angle$ AEF మరియు $\angle$ ABC ని కూడా కొలవండి.

మీరు ఏమి గమనించారు?

$EF = \frac{1}{2}BC$ మరియు $\angle AEF = \angle ABC$ అయినదాన్ని గమనించి EF || BC

మరికొన్ని త్రిభుజాలను తీసికొని ఈ కృత్యాన్ని చేయండి దీనివల్ల ఈ కింది సిద్ధాంతం ప్రకారం నిరూపించవచ్చు.

**సిద్ధాంతం 7.9 :** ఒక త్రిభుజంలో రెండు భుజాల మధ్యబిందువులను కలుపుతూ గీయబడిన రేఖ మూడవ భుజానికి సమాంతరంగాను మరియు దానిలో సగము ఉంటుంది.

కింది ఇచ్చిన సాధన ప్రకారం ఈ సిద్ధాంతాన్ని సాధించవచ్చు.



చిత్రం 7.25

చిత్రం 7.25 లో. AB మరియు AC ల మధ్య బిందువు క్రమంగా E మరియు F అయిన CD || BA

Δ AEF ≅ Δ CDF (కో. భు. కో. నియమం)

కావున EF = DF మరియు BE = AE = DC (ఎలా)

BCDE ఒక సమాంతర చతుర్భుజం (ఎలా)

EF || BC

ఈ విషయంలో $EF = \frac{1}{2}ED = \frac{1}{2}BC$. అని గమనించండి.

సిద్ధాంతం 7.9 యొక్క విలోమము నిరూపిస్తారా? విలోమము సరినా?

ఈ పైప్రమేయం విలోమము కూడా సరి దీనిని ఈ విధంగా నిరూపించవచ్చు.

**సిద్ధాంతం 7.10 :** ఒక త్రిభుజానికి ఒక భుజము మధ్య బిందువు గుండా గీసిన రేఖ మరొక భుజానికి సమాంతరం గావుండి రెండవ భుజాన్ని సమద్విఖండన చేస్తుంది.



చిత్రం 7.26

చిత్రం 7.26 AB మధ్యబిందువు E మరియు $l$ రేఖ E బిందువుద్వారా పోతూ BC కి సమాంతరంగావుంది

CM || BA $\Delta$AEF మరియు $\Delta$CDF లు సర్వసమానత్వాన్ని ఉపయోగించి AF = CF అని చూపండి.

**ఉదాహరణ : 7**

$\Delta$ ABC లో D, E మరియు F లు వరుసగా AB, BC మరియు CA భుజాల మధ్యబిందువులు. వీటిని ఒకదానితో మరొకటి కలుపగా ఏర్పడిన నాలుగు త్రిభుజాలు సర్వసమానమని చూపండి (చిత్రం 7.27).



చిత్రం 7.27

**నిరూపణ :** $\Delta$ ABC లో D,E లు వరుసగా AB మరియు BC ల మధ్యబిందువు సిద్ధాంతం ప్రకారం (7.9) DE || AC

అదేవిధంగా DF || BC మరియు EF || AB.

అగును అందువల్ల ADEF, BDFE మరియు DFCE లు సమాంతర చతుర్భుజాలు ఇప్పుడు సమాంతర చతుర్భుజం

యొక్క కర్ణం BDFE అయి న DE అయినది

అందువల్ల $\Delta$ BDE $\cong$ $\Delta$ FED

కావున $\Delta$ DAF $\cong$ $\Delta$ FED

మరియు $\Delta$ EFC $\cong$ $\Delta$ FED

అందువల్ల అన్ని నాలుగు త్రిభుజాలు సర్వసమానము

**ఉదాహరణ : 8** : $l$, $m$ మరియు $n$ అనేమూడు సమాంతర రేఖలను $p$ మరియు అనేరెండు తిర్యగ్రేఖలు $p$ పై $l$, $m$ మరియు $n$ లు AB మరియు BC సమానంగా అంతర ఖండాలను ఏర్పరచినవి (చిత్రం 7.28).



చిత్రం 7.28

*l*, m మరియు *n* లు పై కూడా సమాన అంతర ఖండాలను ఏర్పరుస్తాయి అని చూపండి.

**సాధన :** AB = BC ఇచ్చినది DE = EF అని చూపాలి

A మరియు F రేఖను గీయగా ఇది *m* రేఖను G వద్ద ఖండించదనుకోండి $\Delta$ ACF మరియు $\Delta$ AFD అను రెండు త్రిభుజాలుగా విభజిస్తుంది

$\Delta$ ACF లో AC మధ్యబిందువు B అవుతుంది (AB = BC) మరియు BG || CF (m || n అయినందున.)

కావున AF మధ్యబిందువు G అయినది (సిద్ధాంతం 7.10 ఉపయోగించి)

$\Delta$ AFD లో AF మధ్యబిందువు G అని అదేవిధంగా చూపించాలి. GE||AD మరియు సిద్ధాంతం 7.10 నుండి DF యొక్క మధ్యబిందువు E అయినది.

అంటే DE = EF

మరొక పద్ధతిలో చెప్పాలంటే *l*, *m* మరియు *n* రేఖలు *q* రేఖపై కూడా సమాంతర ఖండాలు ఎర్పరుస్తుంది.

## అభ్యాసం 7.2

1. ABCD ఒక చతుర్భుజం. AB, BC, CD మరియు DA భుజాల మధ్యబిందువులు క్రమంగా P, Q, R మరియు S అయినవి (చిత్రం 7.29). AC కర్ణం అయితే

   (i) SR || AC మరియు SR = $\frac{1}{2}$AC

   (ii) PQ = SR

   (iii) PQRS ఒక సమాంతర చతుర్భుజం అని చూపండి




చిత్రం 7.29

2. ABCD ఒక రాంబస్ AB, BC, CD మరియు DA భుజాలు మధ్యబిందువులు క్రమంగా P, Q, R అయినవి PQRS ఒక దీర్ఘచతుస్రమని చూపండి.

3. ABCD ఒక దీర్ఘ చతురస్రం. AB, BC, CD మరియు DA భుజాల మధ్య బిందువులు క్రమంగా P, Q, మరియు S అయినవి. PQRS ఒక రాంబస్ అని చూపండి

4. ABCD ఒక ట్రెపీజియం AB || DC, BD కర్ణం మరియు AD మధ్య బిందువు E అయిన. E ద్వారా AB కి సమాంతరంగా ఒక రేఖను గీయండి BC ని F బిందువు వద్ద ఖండిస్తుంది (చిత్రం 7.30). BC కి మధ్యబిందువు F అని చూపండి.



చిత్రం 7.30

5. సమాంతర చతుర్భుజం ABCD లో AB మరియు CD ల మధ్యబిందువులు వరుసగా E F అయిన AF మరియు EC రేఖాఖండాలు కర్ణము BD ని త్రిభాగిస్తాయని చూపండి.

6. ఒక చతుర్భుజంలో ఎదుటి భుజాల మధ్యబిందువులను కలుపుతూ గీయబడిన రేఖాఖండాలు సమద్విఖండన చేసుకుంటాయని చూపండి.



చిత్రం 7.31



7. ABC ఒక లంబకోణత్రిభుజంలో. $\angle C$ లంబకోణము అయిన కర్ణం AB మధ్య బిందువు M గుండా BC కి సమాంతరంగా గీచినరేఖ AC ని D వద్ద ఖండిస్తే.

(i) AC మధ్య బిందువు D

(ii) $MD \perp AC$

(iii) $CM = MA = \frac{1}{2}AB$

## 7.7. సారాంశం

ఈ అధ్యాయంలో ఈ కింది అంశాలను మీరు నేర్చుకున్నారు.

1. ఒక చతుర్భుజంలో అన్ని కోణాల మొత్తం 360°
2. సమాంతర చతుర్భుజం లో ఒక కర్ణం రెండు సర్వసమాన త్రిభుజాలుగా విభజిస్తుంది.
3. ఒక సమాంతర చతుర్భుజం లో

(i) ఎదుట భుజాలు సమానం

(ii) ఎదుటి కోణాలు సమానం

(iii) కర్ణాలు పరస్పర సమద్విఖండన చేసుకుంటాయి.

4. ఒక చతుర్భుజం సమాంతర చతుర్భుజం కావాలంటే

   (i) ఎదుట భుజాలు సమానం లేదా

   (ii) ఎదుట కోణాలు సమానం లేదా

   (iii) కర్ణాలు పరస్పరం సముద్విఖండన చేసుకుంటాయి. లేదా

   (iv) ఒక జత ఎదుటి భుజాలు సమానం మరియు సమాంతరం అయి వుండాలి.

5. దీర్ఘ చతురస్రంలోని కర్ణాలు సమానమై సమద్విఖండన చేస్తుంటాయి మరియు దీని విలోమము కూడా సరైనది.

6. రాంబస్ కర్ణాలు పరస్పరం లంబసమద్విఖండన చేసుకుంటాయి మరియు దీని విలోమము కూడా సరైనది.

7. చతురస్రంలోని కర్ణాలు పరస్పరం సమానము, లంబసమద్విఖండన చేసుకుంటాయి దీని విలోమం కూడా సరైనది.

8. త్రిభుజంలో ఏవైనా రెండు భుజాల మధ్యబిందువులను కలిపే రేఖా ఖండం మూడవ భుజానికి సమాంతరంగాను మరియు దానిలో సగము వుంటుంది.

9. ఒక త్రిభుజంలో ఒక భుజానికి మధ్యబిందువు గుండా గీయబడిన రేఖ మరొక భుజానికి సమాంతరంగా మూడవ భుజాన్ని సమద్విఖండన చేయును.

10. ఒక చతుర్భుజంలోని భుజాల మధ్యబిందువులను క్రమంగా కలిపిన సమాంతర చతుర్భుజం ఏర్పడుతుంది.

# అనుబంధం - 1

## గణితంలో నిరూపణలు

### A 1.1 పరిచయం



మీ స్వంత భూమికి కంచె లేదని అనుకుందాం. మీ ప్రక్కింటివారు ఉన్నట్టుండి ఒక రోజు వారి భూమికి కంచె వేసేస్తారు. వారు మీ భూమి సరిహద్దును దాటి (బౌండరీని) ఆక్రమించుకున్నారని మీకు అనిపిస్తుంది. దీనిని నిరూపించడానికి మీరు ఏం చేస్తారు? బహుశ ఇలా చేయవచ్చు. ఊరి పెద్దలకు మీ ఫిర్యాదు చెప్పి వారివల్ల పరిష్కారం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు. అయితే ఊరి పెద్దలలో భిన్నాభిప్రాయాలతో కొందరు మీ పరంగా మరికొందరు మీ ప్రక్కింటివారి పరంగా సమర్థిస్తే మీరేం చేస్తారు.

అందరూ ఒప్పుకొనేటటువంటి సరైన ఆధారాన్ని (ఋజువులు) చూపాలి కదా? దానికోసం ప్రభుత్వం నుండి అధికారికంగా ప్రకటించబడిన సర్వేనక్షను చూపవచ్చు లేదా దానిని న్యాయాలయంలో సమర్పించి వ్యాజ్యంను సెటిల్మెంట్ చేసుకొనవచ్చు.

**మరొక విషయం:** మీ ఇంటి ఆగస్ట్ 2016 నెల విద్యుత్ బిల్లును మీ అమ్మగారు విద్యుత్ శాఖలో బిల్లు కట్టారు. అయితే వారు సెప్టెంబర్ 2016 బిల్లులో ఆగస్ట్ 2016 నెల బాకి ఉందని చేర్చారు. మీరేం చేస్తారు? ఆగస్ట్ 2016 కు కట్టిన రసీదును చూపించి. బిల్ సరి చేసుకుంటారు కదా? ఇలా కొన్ని విషయాలలో సాధించడానికి సమర్థించడానికి ఇష్టపడకుండా ఊరికే ఉండడం కూడా ఒక్కొక్క సారి జీవితంలో జరుగుతుంది. [దారి ప్రక్కన వస్తువులను కొన్నప్పుడు, అవి బాగా లేకపోవడం మొదలగు వాటిని గుర్తుకు తెచ్చుకోండి.]

వీటిని సాధించడానికి ఇబ్బందులు వద్దనిపిస్తుంది. అయితే, గణిత శాస్త్రంలో ఏదైనా ప్రకటన/ ఉక్తి, సత్యము లేదా అసత్యము అని అలాగే ఒప్పుకోలేము. వాటికి

(Mathematical logic) గణిత తర్కంనకు ఆధారం (ఋజువులు) కావాలి. గణిత తర్కం ఆధారంపై ప్రకటనలను సమర్థించడం లేదా నిరాకరించడం గణితంలో ముఖ్యం. వాస్తవానికి శతాబ్దాలనుండి గణిత తార్కిక సాధనలు ఉనికిలో ఉన్నాయి. అలాగే, గణితంలోని అన్ని శాఖలకు ఇవి ఆధారస్థంభాలు అయినాయి.

మెసపటోమియా, ఈజిప్ట్, చైనా భారతదేశాల ప్రాచీన నాగరికత అభివృద్ధికి గణితమే ఆధార స్థంభం అయిననూ, ఆకాలం వారు, ఇప్పుడు మనం ఉపయోగిస్తున్న విధానంలోనే నిరూపణలను ఉపయోగించే వారనుటకు ఖచ్ఛితమైన ఋజువులు లేవు. గణిత శాస్త్రంలో మొదటి 'గణన సాధన' ను ఇచ్చినవారు 'థేల్స్' (THALES) అని నమ్మడమేనది. థేల్స్‌గారు గ్రీక్ దేశపు వేదాంతి మరియు గణిత శాస్త్రవేత్త.

ఈ అధ్యాయంలో మనము గణిత ప్రవచనం అంటే ఏమి? వాటిని నిరూపించడానికి తర్కం ఏ విధంగా ఉంటుంది? గణిత సాధనలు ఏమేమి కలిగివుంటాయి అని గమనిస్తాము.

### A 1.2. గణిత ప్రవచనములు (Mathematicaly Acceptable Statements)

ఈ అధ్యాయంలో గణితీయంగా స్వీకార్య ప్రవచనం అంటే ఏమిటి? అని వివరించడానికి ప్రయత్నిస్తుంది. ఒక ప్రవచనం అంటే అది ఆ దేశం కాదు, ఆశ్చర్య సూచకవాక్యము కాదు, లేదా ప్రశ్న కూడా కాదు.

ఉదాహరణకు.

(a) మీ వెంట్రుకల రంగు ఏమి? ఒక ప్రశ్నార్థక వాక్యం కాదు?

(b) దయచేసి, నాకు త్రాగడానికి ఒక గ్లాసు నీరు ఇవ్వండి. ఈ వాక్యం వేడుకోవడం లేదా ఆదేశించడమే కాని ప్రవచనం కాదు. అయితే మీ తల వెంట్రుకలు నల్లగా ఉన్నాయి. అనేది ప్రకటన. ఏదైనా ప్రవచనం సామాన్యంగా

- ఎప్పుడూ సత్యమై ఉంటుంది. (సత్యం / అసత్యం
- ఎప్పుడూ అసత్యమై ఉంటుంది (అసత్యం / తప్పు)
- అస్పష్టంగా లేదా సందిగ్ధంగా ఉంటుంది

**అస్పష్టం/సందిగ్ధం** : అనుటకు కొంచెం ఎక్కువ వివరణ అవసరం. ఒక ప్రవచనం అస్పష్ట/సందిగ్ధం అనిపించడానికి రెండు సన్నివేశాలు కారణమవుతాయి. మొదటి సన్నివేశం ప్రవచనం ఎల్లపుడూ సత్యమో లేక అసత్యమో మనకు నిర్ధారించడం కానప్పుడు, ఉదాహరణకు రేపు గురువారం ఒక సందిగ్ధ ప్రవచనం ఎందుకంటే ఈ ప్రవచనం సత్యమో అసత్యమో అని కావలసినంత సమాచారం లేదు.

**రెండవ సన్నివేశం:** ఒక ప్రవచనం అస్పష్ట/ సందిగ్ధం చేయడం వ్యక్తి కేంద్రిత అభిప్రాయం / అంశాలతో కూడి ఉంటుంది. ఉదా: "కుక్క బుద్ధివంత జంతువు" ఈ ప్రవచనం కొందరు ఒప్పుకోవచ్చు, కొందరు ఒప్పుకోక పోవచ్చు.

**ఉదాహరణ 1 :** క్రింది ప్రవచనాలను ఎల్లప్పుడూ సత్యం, ఎల్లప్పుడూ అసత్యం లేదా అస్పష్టం అని తెలిపి మీ జవాబును సమర్థించుకోండి.

(i) ఒక వారానికి 8 రోజులు.
(ii) ఇప్పుడు ఇక్కడ వర్షం వస్తూవుంది.
(iii) సూర్యుడు తూర్పున ఉదయించి, పశ్చిమాన అస్తమిస్తాడు.
(iv) గౌరి కరుణామయి
(v) రెండు బేసి పూర్ణాంకాల గుణలబ్దం సరి పూర్ణాంకము అవుతుంది.
(vi) రెండు సరిసంఖ్యల గుణలబ్దం సరిసంఖ్య అవుతుంది.

**సాధన :**

(i) ఈ ప్రవచనలు ఎల్లప్పుడూ అసత్యం. ఎందుకంటే వారంలో 7 రోజులు ఉంటాయి.
(ii) ఈ ప్రవచన సందిగ్ధం ఎందుకంటే ఇక్కడ అనునది ఎక్కడ అని నిర్ధారితం కాలేదు.
(iii) ఏ ప్రవచనం ఎల్లప్పుడూ సత్యం, ఎందుకంటే దిశలను నిశ్చయించిన తర్వాత మనం ప్రపంచంలో ఎక్కడ ఉన్ననూ, సూర్యుడు తూర్పున ఉదయించి, పశ్చిమాన అస్తమిస్తాడు.
(iv) ఈ ప్రవచనం సందిగ్ధం. ఈ అభిప్రాయం వ్యక్తిగతం. గౌరి కొంతమందికి కరుణామయి. కొంతమందికి కాక పోవచ్చు.
(v) ఈ ప్రవచనం అసత్యం. ఎందుకంటే రెండు బేసి సంఖ్యల గుణలబ్దం సరిసంఖ్యనే అవుతుంది.
(vi) ఈ ప్రవచనం ఎల్లపుడూ సత్యం, ఎందుకంటే సరిసంఖ్యల గుణలబ్దం సరిసంఖ్యనే అవుతుంది.

అయితే ఈ ప్రవచనం సమర్థించడం సదాకాలం సత్యమని నిర్ధారించుటకు కొంచెం పనిచేయవలసి ఉంటుంది. దానిని విభాగం A1.4 లో సమర్థించబడింది. ప్రారంభంలో ప్రస్తావించినట్లు, నిత్య జీవితంలో ప్రవచనాల చెల్లుబాటు (Validity)గురించి మనం ఎక్కువ జాగ్రత్తతో ప్రవర్తించలేము. దానికి కొన్ని ఉదాహరణలు చూద్దాం. మనం మాట్లాడేటపుడు ఒకరికొక్కరు ఎలా చెబుతాం. అబ్బా! "ఈ రోజు చాలా ఉక్క పెడుతోంది. చాలా ఎండగా ఉంది"

ఈ ప్రవచనం సందిగ్ధం / అస్పష్టం అని మనకు అనిపించిననూ, సందర్భానుసారంగా దాని గురించి మనం వాదించం. అలాగే ఒప్పుకొనేస్తాం. మన దేశంలోని వేర్వేరు ప్రదేశాలలో నివసించువారికి ఒక నిర్దిష్ట ప్రదేశంలోని వేడి ఎక్కువ అనిపించవచ్చు. లేక అనిపించకపోవచ్చు. కుమావన్ లాంటి చలి ప్రదేశం వారికి అతి వేడి అనిపిస్తే చెన్నైలో నివసించే వారికి అలా అనిపించకుండా వుండవచ్చు. ఎందుకంటే ఇద్దరి వైయక్తిక అనుభవమే ముఖ్యం కదా?



అయితే గణిత నిరూపణలు అస్పష్టం / సందిగ్ధంగా ఉండుటకు అవకాశం లేదు. గణితంలో ఒక ప్రవచనం ఒప్పుకో తగినది. లేదా చెల్లుబాటు అగునది. అది సత్యం అయి ఉండవచ్చు. లేదా అసత్యమై ఉండవచ్చు. కాని సందిగ్ధం కానే కూడదు. ఒక ప్రవచనం సత్యం అని పిలవాలంటే అది ఎల్లప్పుడూ (సర్వకాలిక) సత్యమే అయి ఉండాలి. అలా కాకపోతే దానిని అసత్య ప్రవచనం అని అంటాం.

ఉదాహరణకు, $5 + 2 = 7$ అనునది ఎల్లప్పుడూ సత్యం అయితే $5 + 3 = 7$ అనునది అసత్య ప్రవచనం.

**ఉదాహరణ 2:** ఈ క్రింది ప్రవచనలు సత్యమో లేక అసత్యమో తెలపండి.

(i) త్రిభుజపు అంతరకోణాల మొత్తం $180°$.

(ii) 1' కంటె పెద్దవైన అన్ని బేసి సంఖ్యలు ప్రధాన సంఖ్యలు.

(iii) ఏదేని వాస్తవ సంఖ్య (real number) $x$ కు, $4x + x = 5x$.

(iv) ప్రతి వాస్తవ సంఖ్య $x$ కు, $2x > x$.

(v) ప్రతి వాస్తవ సంఖ్య $x$ కు; $x^2 \geq x$.

(vi) ఒక చతుర్భుజపు అన్ని భుజాలు సమానంగా ఉంటే అది ఒక చతుర్భుజం.

**సాధన :**

(i) ఇది సత్యప్రవచనం, 6వ అధ్యాయంలో దీనిని సాధించారు.

(ii) ఇది అసత్య ప్రవచనం ఎందుకంటే 9 ప్రధాన సంఖ్యకాదు.

(iii) ఇది సత్య ప్రవచనం.

(iv) ఇది అసత్య ప్రవచనం. ఉదాహరణకు $x = -1$ ఐన $2 \times (-1) = -2$ అలాగే $-2 \not> -1$.

(v) ఇది అసత్య ప్రవచనం ఉదాహరణకు $x = \frac{1}{2}$ ఐతే $\left(\frac{1}{2}\right)^2 = \frac{1}{4}$ అలాగే $\frac{1}{4} \not> \frac{1}{2}$.

(vi) ఇది అసత్య ప్రవచనం ఎందుకంటే వజ్రాకృతిలో కూడా అన్ని భుజాలు సమానంగా ఉంటాయి

ఈ ఉదాహరణల నుండి మీకు అర్థమై ఉండవచ్చు. ఒక ప్రవచనాన్ని గణితంలో అసత్య ప్రవచనం అని చూపడానికి ఒకే ఒక సన్నివేశం / ప్రకరణలో అ ప్రవచనం సత్యమైతే చాలు. పై ఉదాహరణ(2)లో 9 ఒక ప్రధాన సంఖ్య కాదు కాబట్టి 1 కంటె పెద్దవైన అన్ని బేసి సంఖ్యలు ప్రధాన సంఖ్యలు అనే ప్రవచనం సత్యం కాదని చూపబడింది.

ఒక ప్రవచనాన్ని తిరస్కరించడానికి ఉపయోగపడు ఉదాహరణను ప్రత్యుదాహరణ (Counter-Example) విభాగం A1-5 లో ప్రత్యుదాహరణ గురించి వివరంగా చర్చిద్దాం. ప్రవచనాలు 4, 5, 6 ఇవి అసత్య ప్రవచనాలు, కొన్ని నిభందనలు ఉపయోగించి ఈ ప్రవచనాలను సత్య ప్రవచనాలు చేయవచ్చు.

**ఉదాహరణ 3:** క్రింది ప్రవచనాలు సత్య ప్రవచనములు అగునట్లు తగు నియమములు వినియోగించి, తిరిగి రాయండి.

(i) ప్రతి వాస్తవ సంఖ్య $x$ కు, $2x > x$.

(ii) ప్రతి వాస్తవ సంఖ్య $x$ కు, $x^2 \geq x$.

(iii) ఒక సంఖ్యను అదే సంఖ్య చేత భాగిస్తే భాగలబ్ధం '1' అవుతుంది.

(iv) ఒక వృత్తములో ఒక జ్యా వృత్తముపై ఏదైన ఒక బిందువు వద్ద ఏర్పరచు కోణం $90°$

(v) ఒక చతుర్భుజంలో అన్ని భుజాలు సమానమైన అది ఒక చతురస్రం.

**సాధన :**

(i) $x > 0$ అయినప్పుడు $2x > x$.

(ii) $x \leq 0$ లేదా $x \geq 1$ అయినప్పుడు $x^2 \geq x$.

(iii) 0 (సున్న) తప్ప మిగిలిన సంఖ్యలను అదేసంఖ్యలతో భాగించినప్పుడు లభించు భాగలబ్ధం '1'.

(iv) ఒక వృత్తములో ఒక వృత్త వ్యాసం, వృత్తము పై ఏదైన ఒక బిందువు వద్ద ఏర్పరచు కోణం $90°$

(v) ఒక చతుర్భుజంలో అన్ని భుజాలు, కోణములు సమానమైన అది ఒక చతురస్రం.

## అభ్యాసం A 1.1

1. క్రింది వాక్యములు సత్యమో లేక అసత్యమో లేక సందిగ్ధ వాక్యమో తెలియజేస్తూ వివరించండి.

   (i) ఒక సంవత్సరానికి 13 నెలలు

   (ii) దీపావళి పండుగ శుక్రవారం వస్తుంది.

   (iii) మాగడిలో ఉష్ణోగ్రత $26°C$.

   (iv) భూమికి గల ఒక ఉపగ్రహం చంద్రుడు.

   (v) కుక్కలు ఎగుర గలవు.

   (vi) ఫిబ్రవరిలో 28 రోజులు మాత్రమే ఉంటాయి.

2. క్రింది ప్రవచనములు సత్య ప్రవచనములు అగునట్లు తగు నియమములు వినియోగించి, తిరిగి రాయండి.

   (i) చతుర్భుజంలో అంతరకోణాల మొత్తం $350°$.

   (ii) ఏదైనా ఒక వాస్తవ సంఖ్య $x$ కు $x^2 \geq 0$.

   (iii) రాంబస్ (వజ్రాకృతి) ఒక సమాంతర చతురస్రం.

   (iv) రెండు సరిసంఖ్యల మొత్తం ఒక సరిసంఖ్య

   (v) రెండు బేసి సంఖ్యల మొత్తం ఒక బేసి సంఖ్య.

3. క్రింది ప్రవచనములు సత్య ప్రవచనములు అగునట్లు తగు నియమములు వినియోగించి, తిరిగి రాయండి.
   (i) అన్ని ప్రధాన సంఖ్యలు బేసి సంఖ్యలు.
   (ii) ఒక వాస్తవ సంఖ్యయొక్క రెండు రెట్లు ఎల్లప్పుడూ సరిసంఖ్య
   (iii) ఏదైనా $x$ కు, $3x + 1 > 4$.
   (iv) ఏదైనా $x$ కు $x^3 \geq 0$.
   (v) ప్రతి త్రిభుజంలోను మధ్యగతము కోణ సమద్వి ఖండన రేఖ అగును.

### A 1.3. నిగమన నిరూపణ విధానము (Deductive Reasoning)

**సందిగ్ధం** కానటువంటి ప్రవచనములు, సత్యవిలువలు తెలుసుకొనుటకు ఉపయోగించు తార్కిక విధానమే నిగమన పద్ధతి. నిగమన పద్ధతి అర్థం చేసుకోవడానికి క్రింది పజల్‌ను పరిశీలించండి. మీకు నాలుగు కార్డులు ఇవ్వబడినవి. దానిపై ఒక వైపు ఆంగ్ల అక్షరాలు, రెండవ వైపు అంకెలు కలవు.

| A | V | 6 | 5 |
|---|---|---|---|

ఈ కార్డు రచనలో ఒక వైపు సరిసంఖ్య ఉన్న, రెండవ వైపు అచ్చు కలదు. అనే నియమం అలవడించబడినది అనుకొందాం. దీనిని దృఢీకరించడానికి మీరు కనిష్ఠ ఎన్ని కార్డులు తిప్పివెనుక వైపు చూడాలి. మీరు అని కార్డులను మడచి చూడాలనేం లేదు. ఇది మీ ఇష్టం. అయితే, అతి తక్కువ కార్డుల వెనుకవైపు గమనించి తీర్మానించడం మీకు సాధ్యమా?

పై ప్రవచనంలో ఒక వైపు సరిసంఖ్య ఉన్న కార్డు, మరొక వైపు అచ్చు (vowel) ఉంది అనుకోండి. ఐతే కార్డు ఒక వైపు అచ్చు (vowel) , మరొక వైపు సరిసంఖ్య ఉండాలని ప్రవచనంలో లేదు. అందువల్ల అచ్చుగల కార్డు వెనుక వైపు సరిసంఖ్య అయి ఉండవచ్చు కాకపోయి ఉండవచ్చు. కార్డు ఒక వైపు బేసిసంఖ్య ఉంటే మరొక వైపు హల్లు ఉండాలని ప్రవచనములో లేదుకదా.

$\boxed{A}$, $\boxed{V}$, $\boxed{6}$, $\boxed{5}$ కనబడునట్లు ఉండే ఈ నాలుగు కార్డులో A గల కార్డు త్రిప్పి చూడాలా? ఖచ్చితంగా లేదు. ఈ కార్డు వెనుక వైపు సరి/బేసి ఏదేని సంఖ్య ఉండవచ్చు.5 ఉన్న కార్డును త్రిప్పి చూడాలా? అవసరం లేదు. ఎందుకంటే ఈ కార్డు వెనుక వైపు ఏదేని అచ్చు హల్లు ఉండవచ్చు.

మీరు $\boxed{V}$ మరియు $\boxed{6}$ ఈ కార్డుల వెనుక తప్పకుండా చూడాలి. $\boxed{V}$ వెనుక సరిసంఖ్య ఉన్నచో ప్రవచన నియమం పాటించలేదా? అదే విధంగా $\boxed{6}$ వెనుక హల్లు ఉన్ననూ నియమం పాటించబడినట్టే.

ఈ రకమైన తార్కిక ఆలోచనల ద్వారా సమస్యను సాధించుటను **నిగమపద్ధతి** అంటారు.

ఈ నిగమనం అంటే ముందుగానే ఒప్పుకున్న / నిర్ధారణ చేయబడిన ప్రవచనాన్ని ఆధారం చేసుకొని, ఒక నిర్ధారణకు రావడం నిర్ధారణ/తత్వం ఉదాహరణల పరిశీలన - ఉదాహరణలకు పై కార్యాచరణంలో క్రమబద్ధమైన సిరీస్ నుండి మనం కేవలం V 6 ఈ కార్డుల వెనుక వైపు గమనించడానికి తీర్మానించాము.

నిగమన పద్ధతి కొన్ని ప్రవచనములు నిజమో, కాదో తెలుసుకొనుటకు ఉపయోగపడును ఎందువలన అంటే మనము సామాన్య నియమము ప్రత్యేక సందర్భములో కూడ సత్యమే. ఉదాహరణకు రెండు బేసి సంఖ్యల గుణలబ్ధము బేసి సంఖ్యే అవుతుంది. $70001 \times 134563$ ల గుణలబ్ధం బేసి సంఖ్య అని చెప్పినప్పుడు మనము ఆ సంఖ్యలను గుణించకుండానే ఆ వాక్యము నిజమని చెప్పగలము ఎందుకంటే 70001 మరియు 134563 ఈ రెండు బేసి సంఖ్యలు.

నిగమన పద్ధతి అనేక శతాబ్దాలనుండి మానవుని తార్కిక విధానంలో నిగమన పద్ధతి ఒక భాగమైనది. ఉదాహరణకు క్రింది ప్రవచనాలను గమనించండి. "సోలారిస్ విచ్చుకోవాలంటే, విచ్చుకొనే ముందు రోజు ఉష్ణోగ్రత 28°C కంటే ఎక్కువగా ఉండాలి." "2005 సెప్టెంబర్ 15 న కాల్పనిక లోయలో సోలారిస్ పుష్పం విచ్చుకున్నది." ఈ ప్రవచనాలు సత్యమైనవి.

ఇప్పుడు నిగమన పద్ధతిలో కాల్పనికలోయలో 2005 సెప్టెంబర్ 14 నందు ఉష్ణోగ్రత 28°C కంటే ఎక్కువగా ఉన్నదని నిర్ధారించవచ్చు.

మన జీవితంలో కొన్ని సంఘటనల పై కూడా మనం సాధారణంగా ఎల్లపుడు హేతు బద్ధంగా ఆలోచించము. మన ఆలోచనలు ఒక్కొక్కసారి నిజం కావచ్చు. లేక తప్పు కూడా కావచ్చు నీ ఫ్రెండ్ నీతో ఒక రోజు మాట్లాడక పోతే, తనకు నీ పై కోపం వచ్చి ఉంటుందని భావిస్తావు. కాని ఆమె తన పని ఒత్తిడిలో ఉన్నందున నీతో మాట్లాడలేక పోవచ్చు. కావున రోజువారీ సంఘటనలపై నీవు వచ్చిన నిర్ధారణలు సరికాని కారణాలతో వచ్చినది. ఎందుకు? ఆలోచించు.

### అభ్యాసం A 1.2

1. క్రింది ప్రశ్నలను నిగమాను పద్ధతి ద్వారా ఆలోచించి సాధించండి.
   - (i) మానవులు క్షీరదాలు, క్షీరదాలన్నీ సకశేరుకాలు ఈ రెండు ప్రవచనాల నుండి మానవుల గురించి, ఏం చెప్పగలరు.
   - (ii) ఆంథోని ఒక మంగలి, దినేశ్ క్షవరం చేయించుకున్నాడు. దినేశ్‌కు ఆంథోని క్షవరంచేశాడని మీరు అనుకుంటున్నారా?
   - (iii) అంగారక గ్రహవాసుల నాలుకలు ఎర్రగా ఉంటాయి. గులాగ్ (Gulag) అంగారక గ్రహవాసి. రెండు వాక్యముల నుండి గులాగ్ గురించి ఏమి చెప్పగలవు.

(iv) నాలుగు గంటల కంటే ఎక్కువ సేపు వర్షం పడిన మరుసటి రోజు మురికి కాలువలన్నీ శుభ్రం చేయాలి. ఈ రోజు 6 గంటల కాలం వర్షం కురిసింది. ఈ ప్రవచనాల నుండి మీరు మురికి కాలువల స్తితి గురించి మీరు ఏమంటారు.

(v) క్రింది కార్టూన్ నందు ఇచ్చిన ఆవుయొక్క వివేచన (ఆలోచన)లో గల తప్పును తెల్పండి.




2. మీకు నాలుగు కార్డులు ఇవ్వబడినవి ప్రతి కార్డు పై ఒక వైపు అంకెలు, రెండోవైపు కుక్క ఇంగ్లీషు అక్షరములు ఇవ్వబడినాయి. వీటికి ఒక కార్డుకు ఒకవైపు హల్లు ఉంటే, రెండవ వైపు బేసి సంఖ్య ఉంటుంది. అను నియమం కలదు. ఏ రెండు కార్డులను త్రిప్పిన మనం పై నియమము ఉన్నదో, లేదో సరిచూడగలము.

| B | 3 | U | 8 |
|---|---|---|---|

### A 1.4. సిద్ధాంతాలు, పరికల్పనలు మరియు స్వీకృతములు

ఇంతవరకు మనం ప్రవచనంల సత్యవిలువలు పరిశీలించు విధానంలు తెలుసుకున్నాము. ఇప్పుడు సిద్ధాంతములు, పరికల్పనలు, భావనలు, స్వీకృతముల మధ్యగల బేదములు తెలుసుకుందాం.

ఇంతకు ముందు సిద్ధాంతంల గురించి మనం తెలుసుకుని ఉన్నాం? సిద్ధాంతం అంటే ఏమిటి? నిరూపించబడిన గణిత ప్రవచనమును సిద్ధాంతము అంటారు. విభాగం A1.5 లో మీరు గమనించినట్లు ఈ క్రింది సిద్ధాంతాలు ఉదాహరణలు అవుతాయి.

**సిద్ధాంతము A 1.5** : త్రిభుజంలోని మూడు కోణాల మొత్తం $180^0$

**సిద్ధాంతము A 1.2:** రెండు సహజ సరి సంఖ్యల గుణలబ్ధము సరిసంఖ్యయే అవుతుంది.

**సిద్ధాంతము A 1.3:** మూడు వరుస సహజ సరి సంఖ్యల లబ్ధము 16 చే నిశ్శేషంగా భాగించబడుతుంది.

పరికల్పనలు అనేవి మనం నిజం అని భావించే వాక్యములు, ఇవి గణిత ప్రవచనములు, అవగాహన, పూర్వానుభవం పై ఆధారపడి ఉన్నాయని చెప్పబడును. ఇవి సత్యాలు కావచ్చు. లేదా అసత్యాలు కావచ్చు. అవి సత్యం అని నిరూపించబడినపుడు వాటిని సిద్ధాంతములు అంటారు. ఇవి గణితంలోగల నమూనాల ద్వారా, ఊహల ద్వారా, భావనలు రూపొందింపబడును. అటువంటి ఉదాహరణలు కొన్ని గమనించండి. ఇపుడు కొన్ని విన్యాసాలను చూద్దాం. అలాగే తెలివైన నిర్ణయాలను తీసుకోవచ్చు అని పరిశీలిద్దాం.

**ఉదాహరణ 4:** ఏవైనా మూడు క్రమానుగత సరిసంఖ్యల సంకలనం చేద్దాము.

$$2 + 4 + 6 = 12$$
$$4 + 6 + 8 = 18$$
$$6 + 8 + 10 = 24$$
$$8 + 10 + 12 = 30$$
$$20 + 22 + 24 = 66$$

ఈ మాదిరి లెక్కలలో ఏదైనా విన్యాసము కలదా? వీటి గురించి తీసుకోదగిన ప్రతిపాదన ఏమి?

**సాధన :** ప్రతిపాదనలు ఇలా ఉండవచ్చు.

(i) మూడు క్రమానుగత సరి సంఖ్యల మొత్తం సరి శంఖ్య అవుతుంది.

(ii) మూడు క్రమానుగత సరిసంఖ్యల మొత్తం 6 చే నిశ్శేషంగా భాగించబడును.

**ఉదాహరణ 5:** పాస్కల్ త్రిభుజం అను పిలువబడు ఈ సంఖ్యల విన్యాసాన్ని తీసుకొందాం.

| వరుస | | సంఖ్యల మొత్తం |
|---|---|---|
| 1 | 1 | 1 |
| 2 | 1 1 | 2 |
| 3 | 1 2 1 | 4 |
| 4 | 1 3 3 1 | 8 |
| 5 | 1 4 6 4 1 | 16 |
| 6 | 1 5 10 10 5 1 | 32 |
| 7 | : : | : |
| 8 | : : | : |

ఈ విన్యాసాన్ని గమనించి, ఏ ప్రతిపాదనను 7 మరియు 8 వరుసలలో సంఖ్యల మొత్తం గురించి తెలుపుతారు? 21 వరుసలో గల సంఖ్యల మొత్తం ఎంత? '$x$' వ వరుసలో గల సంఖ్యల మొత్తానికి ఒక సరళ సూత్రాన్ని కల్పించగలరా?

**సాధన:**

7 వ వరుసలో గల సంఖ్యల మొత్తం $= 2 \times 32 = 64 = 2^6$

8 వ వరుసలో గల సంఖ్యల మొత్తం $= 2 \times 64 = 128 = 2^7$

21 వ వరుసలో గల సంఖ్యల మొత్తం $= 2^{21-1} = 2^{20}$

$n$ వ వరుసలో గల సంఖ్యల మొత్తం $= 2^{x-1}$

**ఉదాహరణ 6:** త్రిభుజ సంఖ్యలు అను పిలువబడు సంఖ్యావిన్యాసంలో $T_n$ ను రాయండి?




**చిత్రం A 1.1**

చుక్కలను చేర్చినపుడు త్రిభుజాకారం లభిస్తుంది.

ఇక్కడ $T_1 = 1, T_2 = 3, T_3 = 6, T_4 = 10$ ........... ఇలా కొనసాగుతుంది.

$T_1 = 1, T_2 = 3, T_3 = 6, T_4 = 10$ ........... ఇలాగే సాగుతుంది.

$T_5 = ?$ వీటిని మీరు ఊహించగలరా?

$T_6 = ?, T_n = ?$

$T_n$ గురించి ఒక ప్రతిపాదన చేయండి.

సమస్యను క్రింది విధ్యాంలో నిర్మిస్తే మీకు సహాయ పడగలదు.



చిత్రం A 1.2

**సాధన :**

$$T_5 = 1 + 2 + 3 + 4 + 5 = 15 = \frac{5 \times 6}{2}$$

$$T_6 = 1 + 2 + 3 + 4 + 5 + 6 = 21 = \frac{6 \times 7}{2}$$

$$T_n = \frac{n \times (n+1)}{2}$$

జనప్రియమైన ఒక ప్రతిపాదన ఇప్పటికీ పరిహారం కోసం కాస్తోంది. ఈ ప్రతిపాదన సత్యమా? అసత్యమా? అని పరిపూర్ణంగా ఋజువు కాలేదు. దీనిని క్రిష్టియన్ గోల్డ్ బ్యాచ్ (1690 - 1764) గారు నిరూపించారు. ఈ ప్రతిపాదన ఇలా ఉన్నది. 4 కాని 4 కన్నా పెద్దదైనా ఏదైనా సంపూర్ణాంకము రెండు ప్రధాన సంఖ్యల మొత్తంగా రాయవచ్చు.

అతని ఈ భావన ఇప్పటివరకు సత్యము, అసత్యము అని ఋజువు కాలేదు. మీరు కనుక సత్యము లేక అసత్యము అని నిరూపించిన అది సిద్ధాంతము అవుతుంది. గణితంలో మనం ప్రతిపాదించే ప్రతిదానిని సాధించాలా? సాధించలేకపోతే ఎందుకు కాలేదు అని మీకు ఆశ్చర్యం కావచ్చు.




గణితంలో కొన్ని ప్రవచనంలు ఎల్లప్పుడు సత్యంలు అని భావింపబడును, కానీ నిరుపింపబడవు. అవి తమకు తామే సాటి. ఇటువంటి సత్యాలను స్వీకృతములు అంటారు. 5వ అధ్యాయం నందు యూక్లిడ్ స్వీకృతముల గురించి తెలుసుకోని ఉన్నారు.

**యూక్లిడ్ యొక్క మొదటి స్వీకృతము :** "ఒక బిందువు నుండి మరొక బిందువుకు ఒకే ఒక సరళరేఖను గీయగలము."

**మూడవ స్వీకృతము** : "ఒక బిందువు కేంద్రంగా ఏదైనా వ్యాసార్థంతో ఒక వృత్తంను గీయగలము."

ఇవి నిత్య సత్యాలుగా కనిపించుచున్నవి. వీటిని యూక్లిడ్ సత్యాలుగా గ్రహించాడు. ఎందువల్ల మనం ప్రతిదాన్ని నిరూపించలేము కావున కొన్ని స్వీకృతాలను సత్యాలుగా తీసుకొని వాటి ఆధారంగా మిగిలిన సిద్ధాంతములు, భావనలు నిరూపించవచ్చు. అన్ని ప్రవచనాలను సత్యాలుగా ఎందుకు గ్రహించము అని మీరు ఆశ్చర్య పోవచ్చు. కొన్ని భావనలు ఎల్లప్పుడూ నిజాలు కావు. మనం చూచే బొమ్మలు లేక వరుస క్రమం మనల్ని ఒక్కొక్కసారి మోసం చేస్తాయి. అందుకే మనం సత్యంగా భావించే వాటిని నిరూపించాలి.

"రెండు సంఖ్యలను గుణిస్తే వచ్చు సంఖ్య ఆ సంఖ్యలకన్నా పెద్దది" అను భావన ఎల్లప్పుడూ సత్యం కాదు. ఈ ఉదాహరణ చూడండి. $5 \times 0.2 = 1$ ఇది 5 కంటే చిన్న సంఖ్య




**చిత్రం A 1.3**

ఈ రెండు రేఖా ఖండాలలో ఏది పెద్దది.

AB పెద్దదా? అలా కన్పిస్తున్నది కదా అయితే AB, CD లు ఒకే కొలత కలిగినవి. మన దృష్టికి AB పెద్దదిగా కన్పిస్తున్నది. ఈ స్వీకృతాల గురించి మీకు ఇప్పుడు ఆశ్చర్యం కావచ్చు. మన భావనలు చిత్రముల ఆధారంగా కొన్ని మౌళిక సూత్రాలు స్వీకృతాలుగా భావిస్తాము. కానీ అది తప్పు అని కనుక్కొంటే మన స్వీకృతం పనికిరాకుండా పోతుంది మరియు స్వీకృతం తయారు చేయునపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు.

(i) స్వీకృతములు చిన్నగా ఉండేటట్లు తీసుకోవలెను యూక్లిడ్ ఐదు స్వీకృతాల నుండి కొన్ని వందల సిద్ధాంతాలు నిరూపించబడినవి.

(ii) స్వీకృతం ఎటువంటి విరుద్ధత లేనిదిగా ఉండాలి. ఒక స్వీకృతము ఉపయోగించి, వేరొక స్వీకృతము అసత్యము అని చెప్పినచో దానినివ్యతిరేకత అంటారు.

**ప్రవచనము 1** : ఏదైనా పూర్ణాంకము దాని తరువాత వచ్చే పూర్ణాంకంనకు సమానము కాదు.

**ప్రవచనము 2** : ఏదైనా పూర్ణాంకము (0) భాగించిన మరలా అదే సంఖ్య వచ్చును. (సున్నాతో భాగహారం సాధ్యం కాదని గుర్తించుకోండి. అది సాధ్యమైన ఏమి జరుగుతుందో గమనిద్దాం.)

ప్రవచనం 2 లో $\frac{1}{0} = a$, అగునట్లు ఏదేని పూర్ణసంఖ్య '$a$' కలదనుకొనిన $1 = 0$ అగును. కానీ ప్రవచనం 1 నుండి ఏ రెండు వరుస పూర్ణాంకములు సమానం కాదు అను ప్రవచనంనకు వ్యతిరికత అవుతుంది. కావున ప్రవచనం 2 తప్పు అగును.

(iii) ఒక అసత్య స్వీకృతం, విరుద్ధమైన భావనకు దారి తీస్తుంది. ఒక ప్రవచనం దాని వ్యతిరేఖ ప్రవచనం రెండు కనుక సత్యములు అయినా అవి విరుద్ధమైన భావన అంటారు.

పై ఉదాహరణలోని రెండు ప్రవచనాలను పరిశీలిద్దాం.

మొదటి ప్రవచనం నుండి మనం $2 \neq 1$ పరీక్షించి చూపవచ్చు. ఇప్పుడు $x^2 - x^2$ పరిశీలిద్దాం. $x^2 - x^2$ ను కారణాంకాలుగా విభజించండి. (రెండు విధాలుగా విభజించవచ్చు)

(i) $x^2 - x^2 = x(x-x)$

(ii) $(x^2 - x^2) = (x+x)(x-x)$ | $(a+b)(a-b) = a^2 - b^2$ సూత్రాన్ని జ్ఞప్తికి తెచ్చుకోండి.

(i) మరియు (ii) ల నుండి $x(x - x) = (x+x)(x-x)$

L.H.S , R.H.S లో $(x-x)$ తీసివేసి రాసిన $x = x + x = 2x$ అంటే $1 = 2$ అని సూచిస్తుంది.

$1=2$ మరియు $1 \neq 2$ రెండూ సత్యములు అని చెప్పబడుచున్నవి. కనుక దీనిని ఒక 'విరోధాభాసం' అంటారు. ఈ విరోధాభాసానికి కారణం ఏమి? ప్రవచనం 2లో పూర్ణాంకాన్ని (0) సున్న చే భాగిస్తే పూర్ణాంకమే వస్తుంది అనుట ఒక స్వీకృతమును తయారు చేయుటకు అనేక భావనలు లోతైన సునిశిత దృష్టి అవసరము. అవి మరే ఇతర వ్యతిరేక భావాలకు దారి తీయకుండా జాగ్రత్త పడాలి. కొన్ని సందర్భాలలో ఈ స్వీకృతములు నూతన భావాలను కనుగొనుటకు ఉపయోగపడాలి. అధ్యాయం 5 లో యూక్లిడ్ 5 వ స్వీకృతము ఎలా యూక్లిడ్ కాని (నాన్ యూక్లిడియన్ జ్యామితి) రేఖా గణితము నవీన రేఖా గణిత మూలానికి కారణమైనది.

స్వీకృతము అనగా నిరూపన అవసరం లేని సత్యప్రవచనములు పరికల్పనలు నిరూపన కానటువంటి గణిత ప్రవచనాలను (అవి సత్యం అయినా కావచ్చు, అసత్యం అయినా కావచ్చు.) సిద్ధాంతముల తార్కికంగా నిరూపన అయినటువంటి ప్రవచనములు అని జ్ఞప్తికి తెచ్చుకొందాం. సిద్ధాంతములు (Theorem), పరికల్పన, (Conjuctive) స్వీకృతములు (Axioms) అంటే ఏమిటి అని స్మరిస్తూ ఈ విభాగాన్ని పూర్తి చేద్దాం.

(i) **స్వీకృతము (Axioms)** : నిరూపన లేకుండానే సత్యంలుగా భావించే గణిత ప్రవచనములను స్వీకృతములు అంటారు.

(ii) **పరికల్పన (Conjectures)** : సత్యంలుగా భావిస్తూ ఇంతవరకు నిరూపింపబడని గణిత ప్రవచనములను పరికల్పనలు అంటాము.

(iii) **సిద్ధాంతము (Theorem)** : నిరూపిపంబడిన గణిత ప్రవచనములను సిద్ధాంతము అంటారు.

**అభ్యాసము A 1.3**

1. ఏదేని మూడు క్రమానుగత సరి సంఖ్యల గుణలబ్ధాన్ని కనుగొనండి. ఉదాహరణకు $2 \times 4 \times 6 = 48$, $4 \times 6 \times 8 = 192$ ఈ విధంగా ఈ గుణలబ్ధాల అధారంగా మూడు పరికల్పనలను రాయండి.

2. పాస్కల్ త్రిభుజాన్ని గమనించండి.

   వరుస 1 : 1 = $11^0$

   వరుస 2 : 1 1 = $11^1$

   వరుస 3 : 1 2 1 = $11^2$

   వీటి ఆధారంగా వరుస 4, వరుస 5 కు పరికల్పనలను రాయండి. ఈ పరికల్పనలు సమర్థనీయమా, పరిశీలించండి? అదే విధంగా వరుస 6 కు అన్వయం అవుతుందో లేదో చూడండి.

3. త్రిభుజ సంఖ్యలను గమనించి (చిత్రం A-1.2) ఏవైనా రెండు క్రమానుగత త్రిభుజ సంఖ్యల మొత్తాన్ని రాయండి?

   **ఉదాహరణ**: $T_1 + T_2 = 4$, $T_2 + T_3 = 9$, $T_3 + T_4 = 16$ అయితే $T_4 + T_5 = ?$, $T_{x-1} + T_n$కు ఒక పరికల్పన రాయండి.

4. ఈ క్రింది విన్యాసాన్ని గమనించండి.

   $1^2 = 1$

   $11^2 = 121$

   $111^2 = 12321$

   $1111^2 = 1234321$

   $11111^2 = 123454321$ దీని ఆధారంగా

   $\left.\begin{matrix} 111111^2 \ldots\ldots \\ 1111111^2 \ldots\ldots \end{matrix}\right\}$ వీటికి పరికల్పన రచించి సరిచూడండి.

5. ఈ పుస్తకంలో గల ఐదు స్వీకృతాలను పట్టీ చేయండి.

## A1.5 గణిత నిరూపన అనగానేమి?

గణిత నిరూపనలు తెలుసుకునే ముందు గణిత ప్రవచనములు పరిశీలించండి. ఉదాహరణ 1) రెండు సరి సంఖ్యల గుణలబ్ధం సరి సంఖ్య అవుతుంది అని చూపుటకు మీరు ఏమి చేస్తారు. ఏవైనా రెండు సరిసంఖ్యలు తీసుకొని (24 మరియు 2006 లను) గుణిస్తారు. 24 $\times 2006 = 48144$ జవాబు వస్తుంది. ఇది సరి సంఖ్య. ఇలా అనేక ఉదాహరణలలో సరిచూడవచ్చు.

**ఉదాహరణ 2 :** తరగతిలో మీకు వేర్వేరు కొలతలుగల వివిధ త్రిభుజాలను గీచి, వాటి కోణాలను కొలవమని చెప్పవచ్చు. పరికరంలో దోషం ఉన్నట్లయితే సుమారుగా మొత్తం $180^0$ వచ్చును. అయితే త్రిభుజంలోని మూడు కోణాల మొత్తం $180^\circ$ అని చెప్పుతాము. ఈ పద్ధతిలో గల దోషమేమి? సరిచుచుటలో ఎన్ని సమస్యలు ఉండవచ్చు. ఇవి నీవు సత్యం అనుకొని ప్రవచనం రాయుటకు ఉపయోగపడవచ్చు. నా ప్రవచనము అన్ని సందర్భాలలో సత్యం అని నీవు ఖచ్చితంగా చెప్పగలవా? ఉదాహరణకు కొన్ని జతల సరి సంఖ్యల లబ్ధంను కనుగొని, రెండు సరిసంఖ్యల లబ్ధం సరిసంఖ్య అని ఖచ్చితంగా చెప్పగలమా. సరిసంఖ్యలు అనంతాలు, వాటి నన్నింటిని పరీక్షించుట సాధ్యంకాదు. అదే విధంగా కోణాల మొత్తం $180^0$ కానివి ఉండవచ్చు. అలా ఏమైనా మీరు చేయడానికి ప్రారంభిస్తే ఈ క్రింది వ్యంగ్య చిత్రంలోని అమ్మాయిలా మీరు కాగలరు.



ఒక్కొక్క సారి సరిచూచుటలో తప్పుకావచ్చు.

ఉదాహరణకు పాస్కల్ త్రిభుజంలోని (అభ్యాసం-A1.3 లోని ప్రశ్న 2) సరి చూశారు. అది $11^5 \Rightarrow 15101051$ అయితే $11 \times 11 \times 11 \times 11 \times 11 = 11^5 = 161051$ అవుతుంది.

కావున మరొక మార్గాన్ని అనుసరించవలసి ఉంటుంది. దీనికి గల వేరే విధానమే సిద్ధాంత నిరూపన. తక్కువ విధానంలో ఇచ్చిన అంశముల ఆధారంగా స్వీకృతముల ఆధారంగా నిరూపించు విధానమే గణితంలో నిరూపనలు.

గణిత ప్రవచనము అసత్యము అని చెప్పుటకు ఒక ప్రత్యుదాహరణ ద్వారా చెప్పవచ్చు. కొన్ని వేల ఉదాహరణలలో సత్యం అని చెప్పుటకు సరిపోవు. కావున ఒక ప్రత్యుదాహరణతో అసత్యం అని చెప్పగలము.




రెండు బేసి సంఖ్యల మొత్తం బేసి సంఖ్య అవుతుంది. ఇది అసత్యప్రవచనం అని చూపడానికి $(7 + 5) = 12$ అనే ఒకే ఒక ప్రత్యుదాహరణ చాలు కదా!

ఒక గణిత నిరూపనకు కావలసిన అంశాలను పట్టీ చూద్దాము.

(i) ఒక ప్రవచనాన్ని సాధించడానికి ఎలా ముందుకు పోవాలి అనే స్థిరమైన కార్య విధానపు ఆలోచనను కలిగి వుండాలి.

(ii) ప్రతి సిద్ధాంతములోని ముందే ఇవ్వబడిన సమాచారాన్ని స్పష్టంగా అర్థం చేసుకొని ఉపయోగించాలి. ఉదాహరణకు సిద్ధాంతం A1.2 రెండు సరిసంఖ్యల గుణలబ్ధము సరిసంఖ్యనే అవుతుంది. దీనిని చూపడానికి రెండు సహజ సరిసంఖ్యలను తీసుకున్నాం. కావున మనం సరి సంఖ్యల లక్షణాలు ఉపయోగించుకోవాలి.

అధ్యాయం-2లో (బహుపదుల) కారణాంకాల విభజనను సిద్ధాంతములో $p(x)$ అను బహుపదిని ఇచ్చారు. మరియు $p(a) = 0$ అని తెలిపారు. దీనిని ఉపయోగించి మీరు $(x - a)$, $p(x)$కు ఒక కారణాంకము అని చూపాలి. అలాగే సిద్ధాంతములోని పరికల్పనను ఉపయోగించి. మీరు కొన్ని రచనలను చేయవలసి ఉంటుంది. ఉదాహరణకు త్రిభుజంలోని మూడు కోణాల మొత్తం $180°$ అని చూపడానికి ఏదైనా ఒక భుజానికి, దాని ఎదురు శీర్షము ద్వారా వెళ్ళునట్లు ఒక సమాంతర రేఖను గీయాలి. అలాగే సమాంతర రేఖల లక్షణాలను ఉపయోగించుకొనవలెను.

(iii) నిరూపణ అనేది ప్రవచనముల క్రమము, మనము వ్రాయు ప్రతి ప్రవచనము అంతకు ముందు నిరూపించబడిన సిద్ధాంతములు, స్వీకృతములు, పరికల్పనల నుండి తార్కికంగా పొందినది.

(iv) మనం దేనిని నిరూపించాలో లేదా దానికి సంబంధించిన సిద్ధాంతాన్ని సరైన క్రమంలో తగిన పద్ధతిలో నిరూపించాలి. దీనిని అర్థం చేసుకొనుటకు సిద్ధాంతము A 1.1 ను మరియు దాని నిరూపణను విశ్లేషించి నిరూపణ పరిశీలిద్దాం.

అధ్యాయం 6 లో ఈ సిద్ధాంతాన్ని అధ్యయనం చేశారు. మొదట రేఖా గణిత నిరూపణల గురించి కొన్ని విమర్శలనూ / అభిప్రాయాలను గమనిద్దాం. సిద్ధాంతాలను నిరూపించడానికి మనం చిత్రాలపై అనేక సార్లు ఆధార పడతాము మరియు ఇది చాలా ముఖ్యము అయిననూ కూడా నిరూపణ యొక్క ప్రతి ఒక వాక్యము తర్కబద్ధంగా ఉండాలి. తరుచుగా, విద్యార్థులు ఈ విధంగా నిరూపణ చేస్తారు. ఆ రెండు కోణాలు సమానంగా ఉన్నాయి. ఎందుకంటే అవి (కొలతలో) చిత్రంలో సమానంగా ఉన్నట్లు కనబడుతాయి. లేదా రెండు రేఖలూ లంబంగా ఉన్నట్లు కనబడుటచేత వాటి మధ్య కోణము $90°$ కలదు. చూసినప్పుడు కనబడేది అసత్యం కావచ్చు (జ్ఞప్తికి తెచ్చుకోండి. చిత్రం A 1.3)

**సిద్ధాంతము A 1.1 ను గమనిద్దాం.**

**సిద్ధాంతము A 1.1:** ఒక త్రిభుజంలోని మూడు అంతరకోణాల మొత్తం $180°$.

**నిరూపణ :** చిత్రం A 1.4 లో ఉన్నట్లు త్రిభుజం ABC ని పరిగణించండి.

మనం $\angle ABC + \angle BCA + \angle CAB = 180°$ అని నిరూపించవలెను ........... (1)



చిత్రం A1.4

A ద్వారా $\overline{BC}$ కి సమాంతరంగా DE రేఖను గీయండి.

DE కి BC సమాంతరంగా ఉన్నది. మరియు

$\overline{AB}$ ఒక తిర్యగ్రేఖ (Transversal) ............ (2)

కావున $\angle DAB = \angle ABC$ (ఏకాంతర కోణాలు)

కావున సిద్ధాంతం 6.2, అధ్యాయం - 6 ప్రకారం అవి సమానం.

అంటే $\angle DAB = \angle ABC$ ............ (3)

అదే విధంగా $\angle CAE = \angle ACB$ ............ (4)

అందువలన $\angle ABC + \angle BAC + \angle ACB = \angle DAB + \angle BAC + \angle CAE$ ............ (5)

అయితే $\angle DAB + \angle BAC + \angle CAE = 180°$ ............ (6)

ఎందుకంటే అది ఒక సరళరేఖను కలుగజేస్తాయి.

కావున $\angle ABC + \angle BAC + \angle ACB = 180°$

పై నిరూపణలోని ప్రతి వివరణవెనుక కారణాలు పరిశీలిద్దాం.

**దశ 1** : పై సిద్ధాంతము త్రిభుజ ధర్మాలపై ఆధారపడి ఉన్నది. కావున త్రిభుజం ABC తో ప్రారంభిద్దాం.

**దశ 2** : సిద్ధాంతములో BC కి సమాంతరంగా DE గీయాలి. నిరూపణకు ఇది చాలా ముఖ్యమైన దశ.

**దశ 3 మరియు 4** : మనకు తెలిసిన పూర్వ సిద్ధాంతాల ఆధారంగా ఏకాంతర కోణాలు సదృశ కోణాల ధర్మాల ఆధారంగా $\angle DAE = \angle ABC$ మరియు $\angle CAE = \angle ACB$ అని చెప్పగలం.

**దశ 5** : ఒక "సమీకరణమునకు రెండువైపులా సమాన అంశములు కలిపిన ఆ సమీకరణములో మార్పు ఉండదు." అను యూక్లిడ్ సామాన్య భావన ఆధారంగా $\angle ABC + \angle BAC + \angle ACB = \angle DAB + \angle BAC + \angle CAE$ అని రాశాం.

దీనినుండి త్రిభుజము మూడు కోణాల మొత్తము రేఖీయ కోణముల మొత్తమునకు సమానమని చెప్పబడినది.

**దశ 6 :** అధ్యాయం 6లో సరళ జత రేఖల సీకృతం అంటే సరళ రేఖపై ఒక బిందువులో ఏర్పడిన కోణాల మొత్తం 180° అవుతుంది. అన్వయించండి $D\hat{A}B + B\hat{A}C + C\hat{A}E = 180^\circ$ = అని చూపాం.

**దశ 7 :** ఏదైనా ఒకదానికి సమానమైన రెండు అంశాలు పరస్పరం సమానంగా ఉంటాయి. దీనిని అన్వయించండి.

కావున $\underline{|ABC} + \underline{|BAC} + \underline{|ACB} = \underline{|DAB} + \underline{|BAC} + \underline{|CAE} = 180^\circ$ దశ-7 లో సిద్ధాంతములో మనం ఏమి నిరూపించాలని ప్రారంభించామో దానిని నిరూపించాం.

**సిద్ధాంతము : A 1.2**

రెండు సహజ సరి సంఖ్యల మొత్తం సరి సంఖ్యయే అవుతుంది.

**నిరూపణ :** $x$ మరియు $y$ లను రెండు సరిసంఖ్యలు అనుకుందాం.

$xy$ ($x$ మరియు $y$ ల లబ్ధం) సరి సంఖ్యయే అని నిరూపించాలి.

$x$ మరియు $y$ లు సరి సంఖ్యలు కావున అవి 2చే నిశేషంగా భాగించబడతాయి. మరియు వాటి భాగలబ్ధాలు సహజ సంఖ్యలు $m$ మరియు $n$ అనుకుందాం. $\frac{x}{2} = m,\ x = 2m$, హాగూ $y/2 = n,\ y = 2n$ అని చూపాలి. అప్పుడు $xy = 4mn$ ను 2 చే

నిశ్శేషంగా భాగించవచ్చు కావున $xy$ ని 2 చే నిశ్శేషంగా భాగించవచ్చు

$\therefore\ xy$ సరిసంఖ్య.

**సిద్ధాంతం : A 1.3** ఏదేని మూడు క్రమానుగత సరిసంఖ్యల గుణ లబ్ధం 16 చే నిశ్శేషంగా భాగించ బడుతుంది.

**నిరూపణ:** '$n$' అను సహజ సంఖ్యకు క్రమాను గత సరిసంఖ్యలు .

$2n,\ 2n+2,\ 2n+4$ అనుకుందాం..

ఇప్పుడు $(2n) \times (2n+2) \times (2n+4)$

$= 2n \times 2\,(n+1) \times 2\,(n+2)$

$= 2 \times 2 \times 2n\,(n+1)\,(n+2)$

$8n\,(n+1)\,(n+2)$.

ఇక్కడ రెండు అవకాశాలున్నాయి $n$ -సరిసహజ సంఖ్య లేదా $n$-బేసి సంఖ్య అయి ఉండాలి. మొదట $n$ సరిసంఖ్య అనుకుందాం $m$ సహజ సంఖ్య అయిన $n = 2m$ అనుకుందాం.

(i) లో $n = 2m$ రాద్దాం.

$$2n \times (2n+2)(2n+4) = 8(2m)(2m+1)(2m+2)$$
$$= 16\,m\,(2m+1)(2m+2)$$

$2n\,(2n+2)(2n+4)$ 16 చే నిశ్శేషంగా భాగించబడుతుంది.

ఇప్పుడు $n$ బేసి సంఖ్య అనుకుందాం.

$n$ మరొక సహజ సంఖ్య అనుకుందాం.

$n$ బేసి సంఖ్య

$\therefore$ $n+1$ సరిసంఖ్య $n+1 = 2r$ అనుకోందాం.

అప్పుడు $2n\,(2n+2)(2n+4) = 8n\,(n+1)(n+2)$
$$= 8(2r-1) \times 2r \times (2r+1)$$
$$= 16r\,(2r-1)(2r+1)$$

$\therefore$ $2n\,(2n+2)(2n+4)$ 16 చే నిశ్శేషంగా భాగించబడుతుంది.

పై రెండు వివరణల ద్వారా ఏదేని మూడు క్రమానుగత సరిసంఖ్యల గుణలబ్ధం 16 చే నిశ్శేషంగా భాగించబడుతుంది. అని నిరూపించబడినది.

గణిత శాస్త్రజ్ఞులు తమ ఫలితాలను ఎలా కనుగొంటారు మరియు వాటికి ఖచ్చితమైన నిరూపణలు ఎలా రాస్తారు వారికి అంతః జ్ఞానముతో ఊహించుట చాలా ముఖ్యము ఒకే విషయాన్ని పలుమార్గాలలో ఉదాహరణలతో తార్కికంగా ఆలోచించి సరైన నిరూపణకు వస్తారు. వారి సృజనాత్మక ఆలోచనలు అన్ని కలిసి నిరూపణలుగా పరిణమిస్తాయి.

మనము నిగమన పద్ధతి, ఆగమన పద్ధతి పై కూడా కొన్ని ఉదాహరణలతో చర్చించడం జరిగింది.

ఇక్కడ మనం ప్రత్యేకంగా చెప్పుకోవలసినది, భారత దేశ ప్రఖ్యాత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్‌కు ఉన్నత శ్రేణి సృజనాత్మకమే అతని అనేక ప్రవచనాలు, ప్రవచిస్తే అందులో చాలా ప్రవచనాలు సత్యాలై, నిరూపించబడి ప్రఖ్యాత సిద్ధాంతాలుగా ప్రాచుర్యం పొందాయి..



శ్రీనివాస రామానుజన్

## అభ్యాసం — A1.4

1. క్రింది ప్రవచనములను ప్రత్యుదాహరణ ద్వారా అసత్యములని తెల్పండి.
   (i) రెండు త్రిభుజాలలో అనురూపకోణాలు సమానమైన, ఆ త్రిభుజములు సర్వసమానములు
   (ii) ఒక చతుర్భుజంలోని అన్ని భుజాలు సమానములైన అది చతురస్రం.
   (iii) ఒక చతుర్భుజంలోని అన్ని కోణాలు సమానమైతే అది చతురస్రం.
   (iv) $a$ మరియు $b$ పూర్ణాంకాలకు $\sqrt{a^2+b^2}=a+b$
   (v) అన్ని పూర్ణాంకాలకు $2n^2+11$ ప్రధాన సంఖ్య అవుతుంది.
   (vi) $n$ ఒక పూర్ణసంఖ్య అయిన $n^2-n+41$ ఒక ప్రధాన సంఖ్య
2 మీకిష్టమైన సిద్ధాంతాన్ని ఎన్నుకొని, దాని దత్తాంశాన్ని నిరూపణచేసి, ఉపయోగించుకొన్న స్వీకృతము, సిద్ధాంతము మొదలైన అంశాలను ఉల్లేకించి, A 1.5లో దశలు దశలుగా విశ్లేషించినట్లు విశ్లేషించండి
3. రెండు బేసి సంఖ్యల గుణలబ్ధం బేసి సంఖ్యనే అవుతుందని నిరూపించండి.
   (మరపదం : బేసి సంఖ్య $x, x+2$ కానీయండి. ఈ విధంగా)
4. రెండు బేసి సంఖ్యల గుణలబ్ధం బేసి సంఖ్యనే అవుతుందని నిరూపించండి.
5. మూడు క్రమానుగత సరిసంఖ్యల మొత్తము 6చే నిశ్శేషంగా భాగింపబడుతుందని నిరూపించండి.
6. $y=2x$ ఒక సరళరేఖా సమీకరణం అయినప్పుయడు ఆ రేఖపై అసంఖ్యాత బిందువులు గుర్తించబడతాయి.
   [సూచన : $n$ ఒక పూర్ణసంఖ్య అయిన $(n, 2n)$ బిందువు అనుకొనుము]
7. మీ స్నేహితుడు ఒకడు అతను మీకు మనసులోని ఒక సంఖ్య అనుకోమని చెబుతాడు తర్వాత కూడు, గుణించు, భాగించు, తీసివేయి, గాలుగింతలు, మొదలగు క్రియలను చెబుతాడు. దానిని నీవు అనుసరించాలి. చివరకు నీవు మనసులో అనుకొన్న సంఖ్య చెబుతాడు ఎలా? అలాంటి ఉదాహరణలు ఇక్కడున్నాయి. అవి ఎలా సరి అని పరీక్షించండి..
   (i) ఒక సంఖ్య ఎన్నుకొనండి, దానిని రెండింతలు చేయండి. తర్వాత 9ని కలపండి మీ మొదటి సంఖ్య కలపండి. 3 చే భాగించి దానికి 4ను కలపండి. మీరు ఎన్నుకొన్న సంఖ్యచే దీనిని తీసివేయండి. మీ వద్ద మిగిలినది 7. (మీ జవాబు 7)
   (ii) ఏదైనా మూడంకెల సంఖ్య రాయండి. ఉదాహరణకు 425, దీనినే మరలారాసి 6 అంకెల సంఖ్య చేయండి (425 425) మీ సంఖ్య 7,11,13 ల చే నిశ్శేషంగా భాగించబడుతుంది.

## A1.6 సారాంశము

ఈ అనుబంధంలో క్రింది వాటిని మీరు నేర్చుకున్నారు.

1. గణితంలో ఒక ప్రవచనము ఒప్పుకోవాలంటే అది అన్ని సమయాలలో సత్యం అయి ఉండాలి. లేదా అసత్యం అయివుండాలి.
2. ఒక అసత్య ప్రవచనమును, కేవలం ఒక ప్రత్యుదాహరణతో అసత్యమని చూపవచ్చు.
3. నిరూపణ లేకుండానే సత్యములుగా భావించే గణిత ప్రవచనములను స్వీకృతములు అంటారు.
4. సత్యములుగా భావిస్తూ, ఇంతవరకు నిరూపింపబడని గణిత ప్రవచనములు పరికల్పనలు (ఊహలు) ప్రతిపాదన)
5. నిరూపింపబడిన గణిత ప్రవచనములను సిద్ధాంతములు అంటారు.
6. గణిత ప్రవచనములను తార్కిక ఆలోచనల ద్వారా నిరూపించుటను నిగమన పద్ధతి అంటారు.
7. నిరూపణ అనేది వరుస క్రమంలో వ్రాయబడిన గణిత ప్రవచనాల సమూహం. ప్రతి గణిత నిరూపణ ఇదివరకే తార్కికంగా నిరూపించబడిన గణిత ప్రవచనం లేదా ఒక సిద్ధాంతం లేదా ఒక స్వీకృతం లేదా ఒక పరికల్పన అయివుంటుంది.

# జవాబులు / సూచనలు

### అభ్యాసం 1.1

1. అవును, $0=\frac{0}{1}=\frac{0}{2}=\frac{0}{3}$ మొదలగునవి., హారము $q$ లో ఋణసంఖ్యలను తీసుకొనవచ్చు.
2. 3 మరియు 4 ల మధ్యలో అనంతమైన అకరణీయ సంఖ్యలు కలవు. $3=\frac{21}{6+1}$ అని = $4=\frac{28}{6+1}$ అని తీసుకుంటే 6 అకరణీయ సంఖ్యలు $\frac{22}{7},\frac{23}{7},\frac{24}{7},\frac{25}{7},\frac{26}{7},\frac{27}{7}$ వస్తాలు.
3. $\frac{3}{5}=\frac{30}{50}$, $\frac{4}{5}=\frac{40}{50}$ కావున. 5 అకరణీయ సంఖ్యలు : $\frac{31}{50},\frac{32}{50},\frac{33}{50},\frac{34}{50},\frac{35}{50}$ .
4. (i) అవును (సరి), పూర్ణసంఖ్యలలో అన్ని స్వాభావిక సంఖ్యలు వున్నాయి.
   (ii) తప్పు, ఉదాహరణకు 2 ఒక పూర్ణసంఖ్యకాదు.
   (iii) తప్పు , ఉదాహరణకు $\frac{1}{2}$ ఒక అకరణీయ సంఖ్య అయితే, పూర్ణసంఖ్యకాదు.

### అభ్యాసం 1.2

1. (i) సరి ఎందుకంటే వాస్తవ సంఖ్యలు, కరణీయ మరియు అకరణీయ సంఖ్యలతో కూడి ఉంటాయి.
   (ii) తప్పు, ఏ సహజ సంఖ్యకు ఋణసంఖ్య వర్గముగావుండదు.
   (iii) తప్పు, ఉదాహరణకు, 2 వాస్తవ సంఖ్య అయితే, కరణీయ సంఖ్యకాదు.
2. కాదు. ఉదాహరణకు, $\sqrt{4}=2$, ఒక అకరణీయ సంఖ్య.
3. చిత్రం 1.8 లో ఇచ్చినట్లు దశలను పునరావర్తనం చేసి. మొదట $\sqrt{4}$, తరువాత $\sqrt{5}$ ల విలువలను కనుగొనండి.

### అభ్యాసం 1.3

1. (i) 0.36 అంత్యమగు దశాంశము
   (ii) $0.\overline{09}$ అంత్యముకాని దశాంశము
   (iii) 4.125 అంత్యమగు దశాంశము
   (iv) $0.\overline{230769}$ అంత్యమగు దశాంశము
   (v) $0.\overline{18}$ అంత్యముకాని దశాంశము
   (vi) 0.8225 అంత్యమగు దశాంశము.

2. $\frac{2}{7} = 2 \times \frac{1}{7} = 0.\overline{285714}$, $\frac{3}{7} = 3 \times \frac{1}{7} = 0.\overline{428571}$, $\frac{4}{7} = 4 \times \frac{1}{7} = 0.\overline{5714258}$,

$\frac{5}{7} = 5 \times \frac{1}{7} = 0.\overline{714285}$, $\frac{6}{7} = 6 \times \frac{1}{7} = 0.\overline{857142}$

3. (i) $\frac{2}{3}$[$x = 0.666......$ అనుకుంటే $10\,x = 6.666......$ లేదా $10\,x = 6 + x$ లేదా $x = \frac{6}{9} = \frac{2}{3}$]

(ii) $\frac{43}{90}$ (ii) $\frac{1}{999}$

4. 1 [$x = 0.9999......$ అనుకుంటే $10x + 9.9999........$ లేదా $10\,x = 9 + x$ లేదా $x = \frac{9}{9} = 1$

5. $0.\overline{0588235294117647}$

6. $q$ యొక్క ప్రధాన కారణాంకాలు 2 యొక్క ఘాతాంకాలు లేదా , 5 యొక్క ఘాతాంకాలు లేదా రెండు..

7. 0.0100100010000 ........, 0.202002000200002.........., 0.003000300003........ .

8. 0.7507500750007500075......., 0.767076700767000767......, 0.80800800080008 .........

9. (i) కరణీయ సంఖ్య (ii) అకరణీయ సంఖ్య,
(iii) అకరణీయ సంఖ్య (iv) అకరణీయ సంఖ్య (v) కరణీయ సంఖ్య

**అభ్యాసం 1.4**

1. 1.4 లో ఇచ్చినట్టు 2.665 కూడా కొనసాగించండి.
2. ఉదాహరణ 11 లో ఇచ్చినట్లు కొనసాగించండి.

**అభ్యాసం 1.5**

1. (i) కరణీయ సంఖ్య (ii) అకరణీయ సంఖ్య
(iii) అకరణీయ సంఖ్య (iv) కరణీయ సంఖ్య
(v) కరణీయ సంఖ్య
2. (i) $6 + 3\sqrt{2} + 2\sqrt{3} + \sqrt{6}$ (ii) 6
(iii) $7 + 2\sqrt{10}$ (iv) 3
3. వైవిధ్యం కాని మనం కొలతబద్దతో లేదా వేరే పరికరంతో పొడవును కొలిచినపుడు. మనకు సమీప అకరణీయ (బాగలబ్ధ) విలువలను పొందుతామని గమనించండి కావున $c$ కరణీయ సంఖ్యానా లేదా $d$ కరణీయ సంఖ్యానా అని అర్థం కాదు.

4. 1.7 చిత్రాన్ని చూడండి.

5. (i) $\frac{\sqrt{7}}{7}$ (ii) $\sqrt{7}+\sqrt{6}$ (iii) $\frac{\sqrt{5}-\sqrt{2}}{3}$ (iv) $\frac{\sqrt{7}+2}{3}$

## అభ్యాసం 1.6

1. (i) 8 (ii) 2 (iii) 5

2. (i) 27 (ii) 4 (iii) 8 (iv) $\frac{1}{5}\left[125^{-\frac{1}{3}} = \left(5^{3}\right)^{-\frac{1}{3}} = 5^{-1}\right]$

3. (i) $2^{\frac{13}{15}}$ (ii) $3^{-21}$ (iii) $11^{\frac{1}{4}}$ (iv) $56^{\frac{1}{2}}$

## అభ్యాసం 2.1

1. (i) తప్పు. దీనిని విద్యార్థి చూసి గ్రహించవచ్చు

   (ii) తప్పు 5.1 నిబంధనకు వైరుధ్యం కలిగినది.

   (iii) సరి. (ఆధార ప్రతిజ్ఞ 2)

   (iv) సరి. ఒక వృత్తాన్ని మరొక వృత్తంపై ఉంచినప్పుడు అవి చేరుకుంటాయి అలాగే వాటి కేంద్రం మరియు పరిధి ఒక దానికొకటి చేరుకుంటాయి. కావున వ్యాసార్థం కూడా చేరుకోవాలి.

   (v) సరి యూక్లిడ్ మొదటి స్వీకృత సిద్ధాంతం

3. వీటిలో విద్యార్థులు పట్టీ చేయగల నిర్వచించని పదాలు చాలా ఉన్నాయి వాటిలో ఎక్కువ స్థిరతను కలిగి వున్నాయి ఎందుకంటే అవి రెండు వేర్వేరు సందర్భాలను తెలుపుతాయి.

   (i) A మరియు B రెండూ ఇచ్చిన రేఖపై రెండు బిందువులు C బిందువు కూడా ఆ రేఖపై రెండు బిందువుల మధ్య ఉండాలి.

   (ii) A మరియు B లు ఇచ్చిన రేఖపై రెండు బిందువులు C బిందువు AB ని చేర్చే సరళరేఖ పై లేని బిందువు. ఈ స్వీకృతులు యూక్లిడ్ స్వీకృతులను పాటించవు అయితే అవి స్వయం స్వీకృతాలు 5.1 ని పాటిస్తాయి.

4. AC = BC

   AC + AC = BC + AC (సమాంతర ఉన్నవాటిని కలిపారు)

   2 AC = AB [BC + AC ,AB సరళరేఖ]

   కావున AC = $\frac{1}{2}$ AB

5. AB సరళ రేఖ మధ్యబిందువులు C మరియు D లు అనుకుందాం ఇపుడు మీరు C మరియు D రెండూ వేర్వేరు బిందువులు కాదని చూపవచ్చు.

6. AC = BD (దత్తాంశం) ............. (1)

AC = AB + BC (B బిందువు A మరియు C బిందువుల మధ్య కలదు) ............. (2)

BD = BC + CD (C బిందువు B మరియు D బిందువుల మధ్యకలదు) ............. (3)

(2) మరియు (3) ను (1) ప్రతిక్షేపిస్తే,

AB + BC = BC + CD

AB = CD (సమానాలను రెండు వైపులా తీసివేయగా)

7. ఇది ప్రపంచంలోని ఏ భాగంలో నైనా సరైనది కాబట్టి ఇది విశ్వవ్యాప్తమైన సత్యం

**అభ్యాసం 2.2**

1. విద్యార్థి ఇచ్చే సూత్రీకరణాన్ని తరగతిలో చర్చించండి. దానిని విశ్లేషించాలి.

2. *l* ఒకసరళరేఖ *l* రెండు *m* మరియు *n* 5రేఖలను ఖండిస్తుంది. ఐతే అంతరకోణపుమొత్తము రెండు లంబకోణానికి సమానం యుక్లిడ్ 5 స్వీకృతి నుండి రెండు రేఖలు *l* రేఖ ప్రక్కగా ఒకదానికొకటి కలవవు. కొనసాగించబడినవి.

**అభ్యాసం 3.1**

1. 30°, 250°
2. 126°
4. ఒక బిందువు యొక్క అన్ని కోణాలు = 360°
5. ∠ QOS = ∠ SOR + ∠ ROQ మరియు ∠ POS = ∠ POR – ∠ SOR.
6. 122°, 302°

**అభ్యాసం 3.2**

1. 130°, 130°
2. 126°
3. 126°, 36°, 54°
4. 60°
5. 50°, 77°
6. పతన కోణము పరావర్తన కోణానికి సమానం . B బిందువు వద్ద BE ⊥ PQ ని గీయండి. మరియు C బింధువు వద్ద CF ⊥ RS ను గీయండి

## అభ్యాసం 3.3

1. 65°  2. 32°, 121°
3. 92°  4. 60°
5. 37°, 53°
6. Δ PQR లో అన్నికోణాలమొత్తము = Δ QTR లో అన్ని కోణాల మొత్తము . మరియు $\underline{|PRS} = \underline{|QPR} + \underline{|PQR}$

## అభ్యాసం 4.1

1. (i) మరియు  (ii) ఒక అవ్యక్తపద బహుపది,
   (v) మూడు అవ్యక్తపదాలు బహుపది.
   (iii), (iv) బహుపదులలో ఎందుకంటే అవ్యక్తపదాల ఘాతము పూర్ణ సంఖ్యకాదు.
2. (i) 1  (ii) −1  (iii) $\frac{\pi}{2}$  (iv) 0.
3. $3x^{35} - 4$ ; $\sqrt{2}y^{100}$ (వేర్వేరు సహగుణకాలు గల బహుపదాలను రాయవచ్చు)
4. (i) 3  (ii) 2  (iii) 1  (iv) 0
5. (i) వర్గము  (ii) ఘనం  (iii) వర్గము  (iv) సరళ
   (v) సరళ  (vi) వర్గము  (vii) ఘనం

## అభ్యాసం 4.2

1. (i) 3  (ii) −6  (iii) −3
2. (i) 1, 1, 3  (ii) 2, 4, 4,  (iii) 0, 1, 8  (iv) −1, 0, 3
3. (i) అవును  (ii) కాదు  (iii) అవును  (iv) అవును
   (v) అవును  (vi) అవును
   (vi) $\frac{-1}{\sqrt{3}}$ శూన్యం, కాని $\frac{2}{\sqrt{3}}$ శూన్య బహుపదికాదు.  (viii) కాదు.
4. (i) – 5  (ii) 5  (iii) $\frac{-5}{2}$  (iv) $\frac{2}{3}$
   (v) 0  (vi) 0  (vii) $\frac{-d}{c}$

## అభ్యాసం 4.3

1. (i) 0 (ii) $\frac{27}{8}$ (iii) 1

(iv) $-\pi^3+3\pi^2-3\pi+1$ (v) $-\frac{27}{8}$

2. $5a$

3. కాదు, శేషము సున్నా కాలేదు.

## అభ్యాసం 4.4

1. $(x+1)$ (i) కారణాంకం (ii), (iii) మరియు (iv) ల కారణాంకం కాదు.

2. (i) అవును (ii) కాదు (iii) అవును

3. (i) $-2$ (ii) $-\left(2+\sqrt{2}\right)$ (iii) $\sqrt{2}-1$ (iv) $\frac{3}{2}$

4. (i) $(3x-1)(4x-1)$ (ii) $(x+3)(2x+1)$

(iii) $(2x+3)(3x-2)$ (iv) $(x+1)(3x-4)$

5. (i) $(x-2)(x-1)(x+1)$ (ii) $(x+1)(x+1)(x-5)$

(iii) $(x+1)(x+2)(x+10)$ (iv) $(y-1)(y+1)(2y+1)$

## అభ్యాసం 4.5

1. (i) $x^2+14x+40$ (ii) $x^2-2x-80$ (iii) $9x^2-3x-20$

(iv) $y^4-\frac{9}{4}$ (v) $9-4x^2$

2. (i) 11021 (ii) 9120 (iii) 9984.

3. (i) $(3x+y)(3x+y)$ (ii) $(2y-1)(2y-1)$ (iii) $\left(x+\frac{y}{10}\right)\left(x-\frac{y}{10}\right)$.

4. (i) $x^2+4y^2+16z^2+4xy+16yz+8xz$ (ii) $4x^2+y^2+z^2-4xy-2yz+4xz$

(iii) $4x^2+9y^2+4z^2-12yz+12yz-8xz$ (iv) $9a^2+49b^2+c^2-42ab+14bc-6ac$

(v) $4x^2+25y^2+9z^2-20xy-30yz+12xz$ (vi) $\frac{a^2}{16}+\frac{b^2}{4}+1-\frac{ab}{4}-b+\frac{a}{2}$

5. (i) $(2x+3y-4z)(2x+3y-4z)$ (ii) $\left(-\sqrt{2}x+y+2\sqrt{2}z\right)\left(-\sqrt{2}x+y+2\sqrt{2}z\right)$

6. (i) $8x^3 + 12x^2 + 6x + 1$ (ii) $\left(-\sqrt{2x} + y + 2\sqrt{2z}\right)\left(-2\sqrt{2x} + y + 2\sqrt{2z}\right)$

(iii) $\frac{27}{8}x^3 + \frac{27}{4}x^2 + \frac{9}{2}x + 1$ (iv) $x^3 - \frac{8}{27}y^3 - 2x^2y + \frac{4xy^2}{3}$

7. (i) 970299 (ii) 1061208 (iii) 994011992

8. (i) $(2a + b)(2a + b)(2a + b)$ (ii) $(2a - b)(2a - b)(2a - b)$

(iii) $(3 - 5a)(3 - 5a)(3 - 5a)$

(iv) $(4a - 3b)(4a - 3b)(4a - 3b)$ (v) $\left(3p - \frac{1}{6}\right)\left(3p - \frac{1}{6}\right)\left(3p - \frac{1}{6}\right)$

10. (i) $(3y + 52)\left(9y^2 + 25z^2 - 15yz\right)$ (ii) $(4m - 7n)\left(16m^2 + 49m^2 + 28mn\right)$

11. $(3x + y + z)\left(9x^2 + y^2 + z^2 - 3xy - yz - 3xz\right)$.

12. కుడిభాగాన్ని సూక్ష్మీకరించండి?

13. $x + y + z = 0$ సర్వసమీకరణం VIII లో ప్రతిక్షేపించినప్పుడు.

14. (i) $-1260$. A = – 12, $b = 7$, $c = 5$ అనుకుందాం. ఇక్కడ $a + b + c = 0$ $Q$ 13 లో జవాబును ఉపయోగించండి.

(ii) 16380

15. (i) ఒక సాధ్యమైన జవాబు: పొడవు = $5a - 3$, వెడల్పు = $5a - 4$

(ii) ఒక సాధ్యమైన జవాబు: పొడవు = $7y - 3$, వెడల్పు = $5y + 4$

16. (i) ఒక సాధ్యమగు జవాబు : 3, $x$, మరియు $x - 4$.

(ii) ఒక సాధ్యమగు జవాబు : $4k$, $3y + 5$. మరియు $y - 1$

## అభ్యాసం 5.1

1. అన్ని సమానము

6. $\angle BAC = \angle DAE$

## అభ్యాసం 5.2

6. $\angle BCD = \angle BCA + \angle DCA = \angle B + \angle D$

7. ప్రతి యొక్క కోణం 45°

## అభ్యాసం 5.3

3. (ii) నుండి (i), $\angle ABM = \angle PQN$

### అభ్యాసం 5.4

4. BD ను కలిపి మరియు $\angle B > \angle D$. అని చూపండి. AC ను కలిపి మరియు $\angle A > \angle C$ అని చూపండి.

5. $\angle Q + \angle QPS > \angle R + \angle RPS$, మొదలగునవి.

### అభ్యాసం 7.1

1. 36°, 60°, 108° మరియు 156°

6. (i) $\Delta$ DAC మరియు $\Delta$ BCA నుండి, $\angle DAC = \angle BCA$ మరియు $\angle ACD = \angle CAB$ మొదలగునవి చూపండి.

   (ii) సిద్ధాంతం 8.4 నుండి $\angle BAC = \angle BCA$ ను చూపండి.

### అభ్యాసం 7.2

2. PQRS ను సమాంతర చతుర్భుజం అని చూపండి అలాగే. PQ||AC మరియు PS||BD అని కూడా చూపండి దానినుండి $\angle P = 90°$

5. AECF ఒక సమాంతర చతుర్భుజం దానినుండి. AF||CE మొదలగునవి.

### అభ్యాసం A 1.1

1. (i) తప్పు ఒక సంవత్సరానికి 12 నెలలు

   (ii) సందిగ్ధం (దత్త సంవత్సరంలో దీపావళి శుక్రవారము రోజు రావచ్చు, రాకపోవచ్చు.

   (iii) సందిగ్ధం సం లో ఒక్కోసారి మాగడిలో ఉష్ణోగ్రతా 26°c ఉండవచ్చు.

   (iv) ఎల్లప్పుడూ సత్యం.

   (v) తప్పు కుక్కలు ఎగర లేవు.

   (vi) సందిగ్ధం లేపు సంవత్సరం లో ఫిబ్రవరి 29 రోజులు ఉంటాయి.

2. (i) తప్పు. చతుర్భుజపు ఆంతర్ కోణాల మొత్తం 360.

   (ii) సరి, (iii) సరి (iv) సరి

   (v) తప్పు ఉదాహరణకు 7 + 5 = 12 చేసి సంఖ్యకాదు.

3. (i) 2 కంటే పెద్దవైన ప్రధాన సంఖ్యలన్ని తీసి సంఖ్యతో

(ii) రెండింతల స్వాభావిక సంఖ్య ఎల్లప్పుడూ సరిసంఖ్య అవుతుంది

(iii) ఏ $x > 1$ $3x + 1 > 4$

(iv) ఏ $x \geq 0$ , $x^3 \geq 0$.

(v) సమబాహు త్రిభుజంలో ఒక మధ్యరేక కోణ సమద్విఖండన రేఖ అయి వుంటుంది.

### అభ్యాసం A 1.2

1. (i) మనుషులు సకశేరుకాలు.

(ii) లేదు దినేశ్ వేరే ఎవరి చేతనైననూ క్షౌరం చేయించుకొని ఉండవచ్చు.

(iii) గులాగ్ ఎర్రని నాలుకను కలిగి ఉన్నాడు.

(iv) మురికి కాలువలను రేపు శుభ్రపరచాలని నిర్ణయించుకున్నాము

(v) తోకలు కలిగిన జంతువులు కుక్కలే కానవసరం లేదు ఎనుము , కోతి, పిల్లి, మొదలగునవి. ప్రాణులకు తోక కలదు ఐతే అవన్ని కుక్కలు కాదు.

2. మీరు B మరియు 8 ని త్రిప్పిచూడాలి .'B' వెనుక పరిసంఖ్యవుంటే అప్పుడు నియమ భంగం అవుతుంది అదే విధంగా 8 వెనుక హల్లులు వుంటే అప్పుడు నియమ భంగం అవుతుంది.

### అభ్యాసం A 1.3

3. సాధ్యమయ్యె ముందు అభిప్రాయాలు

(i) ఏ దేని మూడు క్రమానుగత సరిసంఖ్యల గుణ లబ్ధం సరిసంఖ్యే అవుతుంది.

(ii) ఏదేని మూడు క్రమానుగత సరిసంఖ్యల గుణలబ్దము ఆరు చే నిశ్శేషంగా భాగించబడుతుంది.

(iii) ఏదేని మూడు క్రమానుగత సరిసంఖ్యల గుణలబ్దము ఆరు చే నిశ్శేషంగా భాగించబడుతుంది

2. ఫంక్తి4 : $1331 = 11^3$

ఫంక్తి 5 : $14\,641 = 11^4$

ఫంక్తి 4 మరియు 5 ఫంక్తి కి ప్రదిపాదనలు మ్యాచ్ అవుతాయి.

6 = 15101051

$11^5 \neq 15101051$ ( $11 \times 11 \times 11 \times 11 \times 11 = 1500051$)

3. $T_4 + T_5 = 25 = 5^2$, $T_{n-1} + T_n = n^2$

4. $111111^2 = 12345654321$

   $1111111^2 = 1234567654321$.

5. విద్యార్థుల చే జవాబులు ఉదాహరణకు యూక్లిడ్ యొక్కస్వీకృతాలు.

**అభ్యాసం A 1.4**

1. (i) సమానం కోణాలు కరిగిన ఏవైనారెండు త్రిభుజాల భుజాల కొలతలు వేర్వేరుగా ఉండవచ్చు.

   (ii) వజ్రాకృతి లోని భుజాల కొలతలు పరస్పరం. సమానంగా ఉంటాయి. అయితే, అది చతురస్రం కాదు.

   (iii) దీర్ఘచతురస్రపు అంతరకోణాలు సమానంగా ఉంటాయి అయితే అది చతురస్రం కాదు.

   (iv) $a = 3$, $b = 4$ అయినప్పుడు ప్రకటన సత్యం కాదు.

   (v) $n = 11$ అయినప్పుడు $2n^2 + 11 = 253$, ప్రధాన సంఖ్య కాదు.

   (vi) $n = 41$ అయితే $n^2 - n + 41$ ప్రధాన సంఖ్య కాదు.

2. విద్యార్థుల సొంత జవాబులు

3. $x$ మరియు $y$ లను బేసి సంఖ్యలు అనుకుందాం తరువాత.

   $x = 2m + 1$ కొన్ని స్వాభావిక $m$ కు మరియు $y = 2n + 1$ కొన్ని సహజసంఖ్యలు $n$

   $x + y = 2 ( m + n + 1)$ కావున అందువలన $x + y$ 2 చే విశ్శేషంగా భాగించబడుతుంది. కావున అది సరిసంఖ్య

4. ప్రశ్న 3. చూడండి. $x = ( 2m + 1)$ $y = (2n + 1)$

   $xy = (2m + 1) (2n +1 ) = 2 ( 2mn + m + n ) + 1$ అందువలన $xy$ 2 చే భాగించబడదు మరియు అది బేసిసంఖ్య

5. $2n$, $2n+2$ మరియు $2n+4$ అను మూడు క్రమానుగత సంఖ్యలు అనుకుందాం వాటి మొత్తము $6(n+1)$ ఇది 6 చే భాగించబడుతుంది.

7. (i) మూల సంఖ్య '$n$' అనుకుందాం ఇప్పుడు క్రింది క్రియలను చేద్దాము.

$$n \to 2n \to 2n+9 \to 2n+9+n = 3n+9$$

$$\to 3n+9 \to \frac{3n+9}{3} = n+3 \to$$

$$\to n+3+4 = 7 \to n+7-n = 7$$

(ii) $7 \times 11 \times 13 = 1001$ ను గమనించండి మూడంకెల సంఖ్య $a.b.c$ అనుకొండి అప్పుడు $1001 \times abc = abcabc$ అవుతుంది కావున ఆరెంకెల సంఖ్య $abcabc$ 7, 11, 13 చే విశేషంగా భాగించ బడుతుంది.

ఊఊఊ